RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 32 పేజీలు: 08 బుధవారం 16 జులై 2025

# బనకచర్ల అంశం చర్చకు రాలేదు





ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డిమాట్లాడుతూ, సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టు అంశం ఏ దశలోనూ చర్చకు రాలేదని స్పష్టం చేశారు.తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నదుల జలాల విభజన, వినియోగంపై కొనసాగుతున్న విభేదాల పరిష్కారానికి ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు, అధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఏపీ నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును నిర్మించాలన్న అంశం ఈ సమావేశంలో ప్రస్తావనకే రాలేదని రేవంత్ చెప్పారు. అలా ప్రస్తావన రాకపోతే, దాన్ని ఆపాలన్న చర్చే ఉండదని స్పష్టం చేశారు.

# రేవంత్ మాటలకు

## చేతలకు పొంతన లేదు

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ మాటలకు చేతలకు ఏమాత్రం పొంతన లేదనిమాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. తెలంగాణలో అధికారిక భవనం ఉన్న రేవంత్ ఓ సెవన్ స్టార్ హెూటల్‌లో ఎందుకు విలేకరుల సమావేశం పెట్టిండ్రు అంటూ నిలదీశారు. క్లబ్‌లకు పబ్బులకు రానంటూ డిల్లవ్‌లు ఇచ్చిన రేవంత్.. సెవన్ స్టార్ హెూటల్స్‌కు మాత్రమే పోతారంటూ సెటైర్లు వేశారు." అర్ధరాత్రి జరిగిన చీకటి ఒప్పందం ఏమిటి. ఎందుకు ఢిల్లీకి పోయావు రేవంత్ రెడ్డి సమాధానం చెప్పు. గతంలో నీతి అయోగ్ మీటింగ్ కు పోను అని అసెంబ్లీలో చెప్పిన రేవంత్ రెడ్డి, ఆ తర్వాత నీతి అయోగ్ మీటింగ్ లో అటెండ్ అయ్యారు. ఊసరవెల్లి కూడా రేవంత్ ను చూసి సిగ్గుపడుతుంది. బనకచర్ల అంశం నేటి ఎజెండాలో లేనప్పుడు ఆపమనే ముచ్చటే రాదు అని రేవంత్ రెడ్డి బుకాయించిండు. అజెండాలో మొట్ట మొదటి అంశం గోదావరి బనకచర్ల ప్రాజెక్టు. కానీ ప్రెస్ మీట్ లో అబద్దం చెప్పిండు. ఏపీ మంత్రి నిమ్మల గారేమో బనకచర్ల పై చర్చించాం అంటడు. పరిష్కారం కోసం కమిటీ వేసాం అంటడు" అని అన్నారు.

## 'స్థానిక' స్థానాలు ఖరారు




ప్రజా గొంతుక డెస్క్ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో రాష్ట్రంలో జెడ్పీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.అప్పుడు 32 జెడ్పీపీలు, ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు 570 చొప్పున, ఎంపీటీసీలు 5,817, గ్రామ పంచాయతీలు 12,848 ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఇప్పుడు 1 జెడ్పీపీ, నాలుగు జెడ్పీటీసీ, నాలుగు ఎంపీపీలు, 44 ఎంపీటీసీ స్థానాలు, 70 గ్రామపంచాయతీలు తగ్గాయి. మేడ్చల్-మల్కాజిగిరిలోని మెజారిటీ గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో ఈ గ్రామీణ జిల్లా ఉనికి లేకుండా పోయింది. దీనివల్లే ఒక జెడ్పీపీ, 4 జెడ్పీటీసీల సంఖ్య తగ్గింది.

## దసరా నాటికి ఉప్పల్-నారపల్లి ఫ్లై ఓవర్ కంప్లీట్

ప్రజా గొంతుక డెస్క్ దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. జులై 16న ఉదయం ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.





## 72 బీసీ కులాలతో భేటీ

ప్రజా గొంతుక డెస్క్ 72 కులాల ప్రతినిధులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం చేయాల్సిన కార్యాచరణపై కె కవిత చర్చించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. '25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది.



## దేశంలోని రైతులకు తీపికబురు

ప్రజా గొంతుక డెస్క్ ఈ భేటీలో భాగంగా పీఎం ధన్‌ధాన్య కృషి యోజన పథకాని కి ఆమోదం తెలిపినట్లుగా వెల్లడించారు. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న 1.70 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష్యంగా లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యతను ప్రోత్సహించడం, పంచాయతీ స్థాయిలో పంటకోత తర్వాత నిల్వలను బలోపేతం చేయడం, నీటిపారుదల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణ లభ్యతను పెంచడం ఈ పథకం లక్ష్యమని తెలిపారు

## మహాలక్ష్మి 2,500 పథకం




ప్రజా గొంతుక డెస్క్ మహాలక్ష్మి పథకంలో భాగంగా 18-55 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం అందించే దిశగా కాంగ్రెస్ సర్కార్ సిద్ధం అవుతోంది. ఈ మేరకు అధికారులు విధి విధానాలను రూపొందిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే మహిళల ఖాతాల్లోకి రూ. 2,500 జమ కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రైతులకు రైతు భరోసా నగదు జమ చేసిన ప్రభుత్వం.. మహిళలకు సైతం ఈ పథకాన్ని అమలు చేసి ఎన్నికల్లోకి వెళితే మరింత లాభసాటిగా ఫలితాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే అధికారులు సెర్ప్, మెప్మా నుంచి మహిళల వివరాలను తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 17 జులై 2025

# పేదింటి నుంచి ప్రతిష్ఠాత్మక పీహెచ్ డీ వరకు..



హాలియాకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ జానయ్య ప్రస్థానం (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై: 16 పేదింటి నుంచి ప్రతిష్ఠాత్మక పీహెచ్ డీ వరకు.. హాలియాకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ జానయ్య ప్రస్థానంసీఎస్ఈలో ఉస్మానియా వర్సిటీ నుంచి డాక్టరేట్ ఓవైపు చిన్నచిన్న పనులు.. మరోవైపు చదువులు టెన్త్, ఇంటర్ లో టాపర్.. ట్యూషన్లు చెబుతూ ఉన్నత చదువులు పోటీ పరీక్షల్లో త్రుటిలో చేజారిన గ్రూప్-1 ర్యాంక్ నిరాశ చెందకుండా.. చదివిన కాలేజీలోనే ప్రొఫెసర్ తమ్ముళ్లు, చెల్లెలు ఉన్నత చదువులకు ప్రోత్సాహం ఎందరో పేద విద్యార్థులకు మార్గదర్శిగా సూచనలు తన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని వెల్లడి.. పేద కుటుంబం.. పెద్ద కుటుంబం.. తండ్రి చిరుద్యోగి.. ఆర్థిక ఇబ్బందులు.. సామాజిక వివక్ష.. ఇన్ని కష్టాల మధ్య మరొకరైతే చదువును నిర్లక్ష్యం చేస్తారు.. లేదా మధ్యలో వదిలేస్తారు.. కానీ, ఆ పిల్లాడు పరిస్థితులను చాలెంజింగ్ గా తీసుకున్నాడు.. పుస్తకమే సమస్తం అనుకున్నాడు.. చిన్నచిన్న పనులు చేస్తూనే చదువు కొనసాగించాడు.. ఇప్పుడు ప్రతిష్ఠాత్మక ఉస్మానియా వర్సిటీ నుంచి డాక్టరేట్ సాధించే స్థాయికి ఎదిగాడు. ఇదంతా నల్లగొండ జిల్లా హాలియాకు చెందిన బొడ్డుపల్లి జానయ్య ఆదర్శ ప్రస్థానం. తాజాగా ఈయన 'కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్' లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ సాధించారు. ప్రతిష్ఠాత్మక సీబీఐటీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ పబ్బోజు (డైరెక్టర్, ఏఈసీ అండ్ సీవోఈ) గైడెన్స్ లో పీహెచ్ డీ పూర్తిచేశారు. జానయ్య తండ్రి పశువుల ఆస్పత్రిలో అటెండర్, తల్లి గృహిణి. వీరికి ఐదుగురు సంతానంలో ఒకరైన జానయ్య... హాలియా జెడ్పీహెచ్ఎస్ లో చదువుతూనే గోలీ సోడాలు, పండ్లు అమ్మడం, మక్క బుట్టలు కాల్చి అమ్మడం వంటి పనులు చేస్తూ ఎంతో కొంత డబ్బు సంపాదిస్తూ కుటుంబానికి ఆర్థికంగా భారం కాకుండా చూసుకున్నారు. అదే సమయంలో పదో తరగతిలో స్కూల్ మొదటి ర్యాంకులో నిలవడం విశేషం. -టెన్త్ లో ప్రతిభ కనబర్చడంతో హాలియా సృజన జూనియర్ కళాశాలలో ఇంటర్ ఉచితంగా చదివేందుకు అవకాశం ఇచ్చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న జానయ్య.. ఇంటర్ లో హాలియా మండల టాపర్ గా నిలిచారు. ట్యూషన్లు చెబుతూ ఇంజనీరింగ్.. ఎంసెట్ లో 831వ ర్యాంక్ తో హైదరాబాద్ లోని ఎంవీఎస్సార్ కాలేజీలో చేరిన జానయ్య.. ఆర్థిక అవసరాల కోసం ట్యూషన్లు చెప్పారు. ఇంజనీరింగ్ తర్వాత సివిల్ సర్వీస్ కోసం సన్నద్ధం అయ్యారు. ఉమ్మడి ఏపీలో 2006లో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల ఇంటర్వ్యూల్లో అవకతవకల కారణంగా త్రుటిలో ఉద్యోగ అవకాశం కోల్పోయారు. అయినా నిరాశ చెందకుండా తాను చదివిన ఎంవీఎస్సార్ కాలేజీలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరారు. ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)లో ఎంటెక్ చదివారు. యూజీసీ నెట్, టీఎస్ సెట్ అర్హతతో ఓయూలోనే పీహెచ్ డీ పూర్తిచేశారు. తోడబుట్టినవారికి స్ఫూర్తిగా.. జానయ్య తాను చదువుకోవడమే కాదు.. తోబుట్టువులకూ స్ఫూర్తిగా నిలిచారు. కుటుంబానికి ఆసరాగా ఉంటూనే.. చెల్లెలు, ఇద్దరు తమ్ముళ్లను ఓయూలో ఎంఎస్సీ చదివేలా ప్రోత్సాహించారు. 2021 లో పీహెచ్డీ ప్రస్థానంలోనే ఆరోగ్య(మూత్రపిండాల) సమస్య తో ఒక తమ్ముడిని కోల్పోయినా, గుండె దైర్యంతో, ఆత్మ విశ్వాసం కోల్పోకుండా పీహెచ్డీ పూర్తి చేశాడు. పేద విద్యార్థులకు ఆసరాగా.. తాను వచ్చిన నేపథ్యాన్ని మరువని జానయ్య.. పేద విద్యార్థుల చదువులకు చేతనైనంత సాయం చేస్తున్నారు. వారికి కెరీర్ పరంగా సలహాలిస్తూ మార్గదర్శిగా వ్యవహరిస్తున్నారు. అలా జానయ్య టీచింగ్ లోనో, సలహాలు పొందినవారు ఇప్పుడు పలు రంగాల్లో స్థిరపడ్డారు. ఇప్పుడు పీహెచ్ డీ సాధించి డాక్టర్ జానయ్య అయిన తాను.. భవిష్యత్ లోనూ ప్రతిభావంతులైన, పేదింటి విద్యార్థులకు అండగా నిలుస్తానని చెబుతున్నారు. జీవితంలో ఏ దశలోనూ ఆశ కోల్పోకూడదని, పట్టుదల వీడకూడదని, పరిస్థితులను తలచుకుంటూ బాధపడొద్దని విద్యార్థులకు సూచిస్తున్నారు డాక్టర్ జానయ్య.



# చాకరిమెట్లలో మొక్కలు నాటిన బీవీఆర్ఐటి కళాశాల చైర్మన్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 16 : మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కుల గ్రామ సమీపంలోని గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణంలో వన మహోత్సవంలో భాగంగా బుధవారం రోజున బీవీఆర్ఐటీ కళాశాల చైర్మన్ కలిదిండి విష్ణు రాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలిదిండి విష్ణు రాజు అనురాధ దంపతులు భక్తులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ ఆంజనేయ శర్మ, పూజారులు దేవ దత్తు శర్మ, అసిస్టెంట్ రామకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

# లివర్‌డోనర్ కోసం ఎదురుచూపు



ఇడ్ గ్రూప్... ప్రజా గొంతుక న్యూస్/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్... జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా కు సంబంధించిన గంగుల రామస్వామి జాండీస్ తో బాధపడుతున్నాడు.లివర్ చాలావరకు డామేజ్ అయింది. హైదరాబాద్ లకిడికపూల్ లోని %+శ్రీవఅముష్ఠశ్రీవం నశీంజుశ్రీ% గత 15 రోజుల నుండి చికిత్స పొందుతూ ఉన్నాడు.దాతలు ఎవరైనా ముందుకు వచ్చి లివర్ డొనేట్ చేస్తారని వారి కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు.రామస్వామి భార్య ఉమామహేశ్వరి కాల్. 8096474552



# సొంత నిధులతో గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు.

### చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉప్పరి ఆంజనేయులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 16: మెదక్ జిల్లా. శివంపేట మండలం, లచ్చిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అనుచరియుడు ఉప్పరి ఆంజనేయులు తన సొంత నిధులతో లచ్చిరెడ్డి గూడెం గ్రామానికి, మరియు శివయ్య గూడెం గ్రామపంచాయతీ బోనాల పండుగ సందర్భంగా 20,000 రూపాయల విలువగల ఫిలిప్స్ కంపెనీ వీధి దీపాలను గ్రామపంచాయతీ సెక్రటరీ సునంద మేడం గారికి అందజేయడం జరిగింది. ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బల్లెంల మహిపాల్ రెడ్డి, బండ ఆంజనేయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.







# క్రాంతి నగర్ కాలనీలో 9వ సీజన్ క్రికెట్ టోర్నమెంట్...

క్రాంతి నగర్ ప్రీమియర్ లీగ్ విజేత కె ఎన్ సీ-1బొడ్డోజు వజ్రమ్మ సత్యనారాయణ జ్ఞాపకార్థం ప్రజా గొంతుక న్యూస్/కుత్బుల్లాపూర్/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్ ... కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీ లో జరిగిన ప్రీమియర్ లీగ్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ గత రెండు రోజులు గా రసవత్తరంగా సాగింది. 9వ సీజన్ ను బొడ్డోజు రవి శంకర్ అమ్మానాన్న వజ్రమ్మ సత్యనారాయణ జ్ఞాపకార్థం నిర్వహించారు.ఈ టోర్నమెంట్లో మొత్తం12 జట్లు పాల్గొనగా కే ఎన్ సి %ఆ%1 జట్టు శివ,కిరణ్,చరణ్,తిరు,వర్ధన్, మణికంఠ,చరణ్ సాయి,టోనీ టీం సభ్యులు విజేతలుగా నిలవగా,హెచ్ హెచ్ హెచ్ టీం రన్నర్ గా నిలిచింది. ముఖ్యఅతిథిగా హాజరైన క్రాంతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి శ్రీనివాస్...మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుండాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి కావాల్సిన ప్రోత్సాహం సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీతో పాటు నగదు బహుమతిని అందజేశారు.కార్యక్రమంలో నిర్వాహకులు బొడ్డోజు రవి శంకర్ తో పాటు కాలనీ వాసులు జైపాల్ రెడ్డి, వెంకటేష్,మహేష్,దేవిద్,నాగరాజ్ ,భద్రా, శ్రీకాంత్,హేమంత్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న లక్కారం క్యాంప్ ఆఫీస్ లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు (1)ఎల్ల సంతోష్ 50,000 ( 2) శామకూరి అంజయ్య 34,000 రూపాయలు (3) గుండబోయిన రజిత 15000 రూపాయలు, (4) మంచికంటి శ్రీనివాస్ 58 వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతరాజు అచ్చయ్య రావుల స్వామి పందుల రాజేష్ గౌడ్ చామకూరి రాజయ్య బత్తుల భద్రం చామకూరి యాదయ్య ఉదరి సురేష్ బొడిగె బాలకృష్ణ వీరమల్ల సత్తయ్య చింతల సాయిలు పాకం చిరంజీవి మాదగ్ని గోపాల్ వస్త్రం గంగారం రాజశేఖర్ రెడ్డి శ్రీకాంత్ మహేష్ బెడదం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# గాజులరామారం డివిజన్ లో హైదరాబాద్‌మేయర్‌విజయ లక్ష్మి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జిహెచ్ఎంసి కమిషనర్ జోనల్ కమిషనర్ బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గారితో కలిసి బుధవారం వన మహోత్సవం సందర్భంగా డివిజన్ లోని షిరిడీ హిల్స్ కమిటీ హాల్ పార్కులో చెట్లను పార్కులో వేసినటువంటి బోరును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగుల అంజలి యాదవ్,షిరిడీ హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కైలాస్ హిల్స్ అసోసియేషన్ సభ్యులు, సాయినేత, శ్రీనివాస్ రెడ్డి జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొని మేయర్ విజయలక్ష్మి కి కాలనీ అభివృద్ధి కార్యక్రమాల గురించి కార్పొరేటర్ తో కలిసి వినతి పత్రాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరు కాలనీ అసోసియేషన్ ఇంటింటికి చెట్లను పంపిణీ చేసి వనమహోత్సవాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేయర్ పిలుపునిచ్చారు.



# నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు కొనసాగుతున్న వరద ప్రవాహం.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై: 16 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు కొనసాగుతున్న వరద ప్రవాహం...ఇన్ ఫ్లో : 65,900 క్యూసెక్కులు ఔట్ ఫ్లో :1650క్యూసెక్కులు.. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం: 590.00 అడుగులు... ప్రస్తుత నీటి మట్టం : 558.10అడుగులు.. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం :312,0450 ప్రస్తుత నీటి నిల్వ 227.9793 టీఎంసీలు....

# బల నారాయణ సంవత్సరికం కార్యక్రమానికి హాజరైన చెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధన రమేష్ .





వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 16 జులై 2025. చెన్నారావుపేట మండలం పరిధిలోని, బోజెర్వు గ్రామపంచాయతీ కి చెందిన బత్తుల బలనారాయణ సంవత్సరికం కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధన రమేష్ పాల్గొని,పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కార్యదర్శి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ వీరారెడ్డి, బ్లాక్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, మండల వైస్ ప్రెసిడెంట్ వీరన్న, మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు,కార్యదర్శి మోహన్, లింగాపురం అధ్యక్షుడు మచ్చిక కుమారస్వామి, పాపయ్యపేట అధ్యక్షుడు కంచ ప్రభాకర్, బోజెర్వు అధ్యక్షుడు రాథోడు బిక్షపతి, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కన్నం సందీప్, యూత్ నాయకుడు శోభన్ , వెంకట్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఆపదలో ఉన్న వారికి ఆసరాగా, సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిలు నిలుస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

సీఎం సహాయ నిధి ద్వారా 34 మందికి చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి షాద్‌నగర్. ప్రజా గొంతుక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి సహాయ నిధి (%జ.వీ.=.ఖీ%) ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తున్నామని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం షాద్‌నగర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం 34 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ %-% "ప్రతి పౌరుడి కష్టాన్ని ప్రభుత్వం గుర్తిస్తుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దూరదృష్టితో రాష్ట్రంలోని ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారుతోంది. వైద్య సహాయం, అత్యవసర ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ నిధి ఎంతగానో ఉపశమనంగా ఉంటుంది. భవిష్యత్తులో మరిన్ని కుటుంబాలకు చేయూత ఇవ్వడమే నా లక్ష్యం" అని చెప్పారు. ఫరూక్‌నగర్, కేశంపేట, కొత్తూరు, నందిగామ, చౌదర్‌గూడ, కడ్తాల, కుల్కచర్ల, చిన్నచింతకుంట, దామరగిద్ద, మరికల్, పెంట్లవెల్లి, చిన్నంబావి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఈ నిధి మంజూరైంది. ముఖ్యంగా ఫరూక్‌నగర్‌కు చెందిన చిత్తాపూర్ సుగుణ, చెన్నయ్య, ఉమంత్యాల సునీత, గడ్డం హరీష్, అలవాల పవన్ కుమార్, వన్నాడ నవ్య రాణి, గుడవారతి శ్యాంసుందర్, అనిమి పద్మమ్మలు, కేశంపేట మండలానికి చెందిన కాసారపు రంగయ్య, భూపాల్ రెడ్డి, అంజమ్మ, రేణుక, కొత్తూరు మండలానికి చెందిన సభావాత్ కిషన్, ప్రవీణ్ కుమార్, నరసింహారెడ్డి, సురేందర్ రెడ్డి, మైలారం సింధు, నందిగామ మండలానికి చెందిన కట్న జ్ఞానేశ్వర్, మామిలపల్లి పెంటయ్య, చౌదర్ గూడ మండలానికి చెందిన పిట్ట అనిత, లింగమ్మ, జనార్ధన్ రెడ్డి, కడ్తాల మండలానికి చెందిన బట్టు యశోద, మరికల్ మండలానికి చెందిన రామచంద్రయ్య లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయగా, పెంట్లవెల్లి మండలానికి చెందిన కర్ణకోట శ్రీనివాసులు, చిన్నంబావి గ్రామానికి చెందిన కుంభకారి నరేష్ లకు ఎల్ఓసీలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జడ్పీటిసి రామకృష్ణ, బాబురావు, శేఖర్ పంతులు, కాట్న రవీందర్, యారం శేఖర్ రెడ్డి, నాగిళ్ల వెంకటేష్, బాలరాజు గౌడ్, శ్రీశైలం యాదవ్, గోపాల్ గౌడ్, పిట్టా ప్రేమ్ కుమార్, మధుసూదన్ రావు, సోలిపూర్ ఆంజనేయులు, మున్నూరు నరేందర్, ఆనంద్ యాదవ్, నరేందర్ రెడ్డి, ఘనపూర్ నర్సింలు, గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ %-% "ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారు మాకిచ్చిన సహాయం మరువలేనిది. మా కుటుంబాలను కాపాడినట్టే. ఎమ్మెల్సీ కి మా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు



## జాగృతి పోలీస్ కళా బృందం , అవగాహన కార్యక్రమం- జయముఖీ కాలేజీ.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 16 జులై 2025. వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ , ఆదేశాల మేరకు ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1 :00 గంటల వరకు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జయముఖి ఇంజనీరింగ్ కాలేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి. జానకి మేడమ్ గారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని మరియు రోడ్డు ప్రమాదాలు,డయల్ 100,షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని పలు అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి. కాలేజీ విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగ ఉంటామని ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమానికి నెక్కొండ సీఐ శ్రీనివాస్, చెన్నారావుపేట %వా ×% రాజేష్ రెడ్డి ,కాలేజ్ యాజమాన్యం చంద్రశేఖర్ రెడ్డి, డీన్ అకాడమిక్ ఎండి హమీద్ పాష ,కాలేజ్ స్టాఫ్,అధ్యాపక బృందం,బ్లూ కోట్ హెడ్ కానిస్టేబుల్స్ కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏ ఎస్ ఐ నాగమణి , సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు,రత్నయ్య , పూల్ సింగ్, శ్రీనివాస్, నారాయణ ,విక్రమ్ రాజు, చిరంజీవి,మరియు కాలేజ్ స్టూడెంట్స్ తో కలిపి సుమారు 400 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 8వేలకోట్లఫీజు బకాయిలువెంటనే విడుదలచేయాలి

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భువనగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లిస్తే కమీషన్లు రావని అదే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తే 20% నుంచి 30 %శాతం కమీషన్లు వస్తాయని అందుకే 30 లక్షల నిరుపేద విద్యార్థులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించడం లేదని అన్నారు. సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆరోపించారు. వారు మాట్లాడుతూ రీయంబర్స్మెంట్ స్కీమ్ను ఎత్తేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని,ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద వర్గాల కోసం అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని పెట్టించాడులి యధావిధిగా ఈ పథకాన్ని కొనసాగించాలి చాలాకాలంగా పెండింగ్లో ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు రీయెంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా మరోవైపు ఫీజుల స్కీములను ఎత్తేయడానికి ట్రస్ట్ బ్యాంకును ఏర్పాటు చేసి, దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామన్న కొత్త నాటకంకు తెర లేపారని ఆరోపించారు. ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితు ల్లోనూ అంగీకరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించక బీసీ,ఎస్సీ,ఎస్టీ, ఈబీసీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఉన్నత చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుసున్నా కనీసం రూ.20 రూపాయలు కూడా విద్యార్థులకు చెల్లించలేదన్నారు. పక్క రాష్ట్రమైన ఏపీలో ఇప్పటికే రెండు దఫా లుగా రూ.1,500 కోట్లు విడుదల చేశారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కాలేజీ హాస్టళ్లలో సీట్లు లభించక విద్యార్థులు రైల్వేస్టేషన్, బస్టాం డ్లలో స్నానాలు చేస్తూ రాత్రివేళ అక్కడే పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కొత్తగా రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న హాస ళ్లలో 20 శాతం సీట్లు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో సామాజికవేత ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, బైరి దీపక్ గౌడ్, శివ, ఆకుల భువనేశ్వర్, గూడూరు నిఖిల్, మట్ట జస్వంత్, వెంకట్, సాయినాథ్, కౌశిక్, మల్లేష్, గణేష్, కళ్యాణ్, కార్తీక్, శ్రవణ్, శేఖర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## పల్లెల్లో గులాబీ జెండా ఎగరాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటి గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరవేయాలని దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని గౌరారం పంచాయతీ పరిధిలో తాటివారిగూడెం లో పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కనితి రాముడు, కో-కన్వీనర్ ఎండి. జానీ పాషా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ సాధనకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజానీకం ఇచ్చిన తీర్పు స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల్లో ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం పని చేయాలని, బీఆర్ఎస్ పార్టీ త్యాగాలతో పుట్టిన పార్టీ అని, ఎన్ని ఆటంకాలు ఎదురైన లక్ష్య సాధన కోసం వెనుకడుగు వేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో పల్లెల పురోగతి ఎలా ఉందో కాంగ్రెస్ పాలనలో పల్లెల ప్రగతి ఎలా ఉందో ప్రజలకు అర్థమవుతుందని, ప్రజలు మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన ను కావాలని కోరుకుంటున్నారని అన్నారు. పల్లెల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఉంటే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతాయని ఇందుకు అనుగుణంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు కలసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు తునికి కామేష్.దామెర్ల శ్రీనివాసరావు. యూత్ కమిటి నాయకులు వాగే కిట్టు పైడిగూడెం మాజీ ఉపసర్పంచ్ నర్సింహారావు, తాటి వీరయ్య. కన్నయ్య,సోడి సురేష్, ఉయిక రమేష్, మీడియం గోపాల్ రావు,అజ్మీరా రమేష్, గట్టుపలి వెంకటేష్, కొండ్రు దుర్గయ్య, కంగాల కృష్ణ,పర్సిక లక్ష్మి, గడ్డం గంగరాజు, శ్యామల వెంకటేష్, మడకం శంకర్, సోడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు.. క్యూలైన్‌లో మహిళలు దొరకని ఎరువులు

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట జూలై 16 : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని యూరియా కొరత తీవ్రంగా ఉండగా బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు 300 బస్తాలు యూరియా వచ్చాయని తెలిసి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో రైతులు దొరుకుతుందో దొరకదో అని ముందస్తుగానే క్యూ లైన్లు కట్టారు పెద్ద ఎత్తున మహిళలు రైతులు రావడంతో వచ్చిన బస్తాలకి రైతులుకు సరిపడా బస్తాలు రాకపోవడంతో సహకార సంఘం సిబ్బందికి తలనొప్పిగా మారింది ఒక ఆధార్ కార్డుకు రెండు బస్తాల యూరియా చొప్పున పంపిణీ చేస్తూ వాటికి ఆఫ్ లీటర్ నానో లిక్విడ్ యూరియాను లింకుతో కట్టబెడుతున్నారు దీంతో రైతులు ఆందోళన చేస్తూ అవసరం లేకున్న నానో యూరియా లిక్విడ్ బాటిల్ ను కట్టబెడుతున్నారని దీనికి రైతులకు అదనంగా రూ.250 భారం పడుతుందని వాపోతున్నారు కొందరు రైతులు యూరియా బస్తాలు సరిపడా అందకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు వ్యవసాయ పనులన్నీటిని వదులుకొని కుటుంబంతో సహా నిలబడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ అధికారులు స్పందించి సకాలంలో యూరియాను తెప్పించి రైతులకు సరఫరా చేయవలసిందిగా వారు కోరుతున్నారు.



## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానం.

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట జూలై 16 : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత సంవత్సరము మండల స్థాయిలో 10వ తరగతిలో మంచి మార్పులు సాధించిన 15మంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్ ) ప్రతిభా పురస్కారం లను ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శేఖర్ అధ్యక్షత మండల విద్యాధికారి బిక్షపతి చేతుల మీదుగా అందించడం జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గత సంవత్సరం పదో తరగతిలో మంచి మార్పులు సాధించిన టాపర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి మంచి మార్కులు సాధించడం మొదటి స్టెప్ మాత్రమే అని, ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మంచి మార్పులు సాధించాలని,విద్యార్థులు ఉత్తమ లక్ష్యాన్ని నిర్ణయించుకొని లక్ష సాధన కొరకు క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు అవార్డ్స్ అందించడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి వచ్చినటువంటి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.




## బీసీలకు 42 రిజర్వేషన్లు ఆమోదం చేసినందుకు ధన్యవాదాలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):తెలంగాణా ప్రభుత్వం ప్రజాపాలనలో పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశం మేరకు బి.సి.లకు 42% రిజర్వేషన్లు మంత్రి వర్గం ఆమోదం చేసి చట్ట పరిధిలు.రాష్ట్ర గవర్నర్ జిహదేవ్ ఆర్డినెన్స్ బిల్లు పంపడా ద్వారా తెలుగాగా కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన మాటను కట్టుబడి బి.సి. డిక్లరేషన్ బిల్లు అమలు పరిచేందుకు కృషి చేసినందుకుగాను రాష్ట్ర బి.సి వర్గాలు కాంగ్రెస్ పక్షంగా ఉంటామని అదే విధంగా,రాజ్యాంగ విలువలు,నిర్ణయాలు బి.సి.వర్గాలకు ఒక హక్కు ఆస్తిగాను ఉంటదని కాబట్టి రాజీవ్ గాంధీ,మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కేబినెట్ మంత్రి వర్గాలకు,ఎమ్మెల్యేలకు,బీసీ రాష్ట్ర సంఘాల తరపున ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వరంగల్ తూర్పు 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 17 జులై 2025

## చెన్నారావుపేట మండల మున్నూరు కాపు సంఘ నూతన కమిటీ ఎన్నిక



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 16 జులై 2025. చెన్నారావుపేట మండలానికి చెందిన, మున్నూరు కాపు సంఘం-నూతన కార్యవర్గమును ఎన్నిక చేసింది. ఈ సంఘానికి అధ్యక్షులుగా అడప రమేష్, ఉపాధ్యక్షులుగా మారెల్లి చిన్న సాంబయ్య, కార్యదర్శిగా చిన్న పెల్లి బిక్షపతి, కోశాధికారిగా తోట రవిబాబు , యువజన సంఘం కోశాధికారి అడపా మహేష్, కార్యవర్గ సభ్యులు/డైరెక్టర్లు గా అడప యాకయ్య, మద్రి రాజు, బొజ్జ విజయ్, బండి గణేష్, మాసాడి రమేష్, తోట రాము లు ఎన్నుకోబడినారు.

## గోకారం ధర్మారెడ్డి పల్లి కాలువ.పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ జులై 16 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని గోకారం ధర్మారెడ్డి పల్లి కాలువ పనులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులతో కలిసి పనులను పరిశీలించారు పనులను తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ ను మర్యాదపూర్వకంగా కలిసిన



ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు చింత నవీన్ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేత ప్రజా గొంతుక న్యూస్, (జులై 16)సూర్యాపేట: సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జీ రా%శీ% రెడ్డి దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ల సూచన మేరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ గా నియమితులైన కె, శ్రవణ్ కుమార్ ను బుధవారం శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు చింత నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెడిసిన్ అందుబాటులో లేకపోవడం వలన రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ కు అందజేసి మాట్లాడారు. మధ్యాహ్నం వరకే స్కానింగ్ సెంటర్ పనిచేయడం వల్ల పేద రోగులు అనేక సమస్యలకు గురవుతున్నారని అన్నారు. బీపీ మిషన్, జి ఆర్ బి ఎస్ కూడా పనిచేయడం లేదని రోగులకు ట్రీట్మెంట్ సక్రమంగా అందడం లేదని కాబట్టి తక్షణమే జిల్లా అధికారులు స్పందించి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు.కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ పట్టణ నాయకులు వేణు, సాయి, శివకుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడికి సన్మానం



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 16 జులై 2025. చెన్నారావుపేట మండలం కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడి గా ఎన్నికైన సిద్ధన రమేష్ ను , తోపన గడ్డ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాణోత్ విజయ్ సింగ్ ఆధ్వర్యంలో, అమీనాబాద్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా సిద్ధేన రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సిద్దేన రమేష్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో మండల అధ్యక్షుడి గా అవకాశం ఇచ్చిన ప్రియతమ నేత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి సహకరించిన మండల నాయకులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేథానికి కృషి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాలోతు సురేష్ , గ్రామ కాంగ్రెస్ నాయకులు, బాదా వతు శివ ,బానోతు లక్ష్మణ్ ,బానోతు శ్రీనివాస్ ,వాంకుడొతు భద్రు ,గూగులోతు జయరాం, ధారవతు బాలు తదితరులు పాల్గొన్నారు.

# “కలం మౌనంగా ఉంటే... దౌర్జన్యాలకి ఎత్తుగడలు ఎక్కువవుతాయా?”



జర్నలిస్టులపై దాడులు ఎక్కడికీ తీసుకెళ్తాయి? షాద్‌నగర్‌లో సీనియర్ జర్నలిస్టుపై దాడి... వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ తీవ్ర ఆగ్రహం షాద్‌నగర్, జూలై 17 (ప్రజా గొంతుక):పత్రికా రంగాన్ని అణిచేసేందుకు కొందరు దుర్మార్గులు రంగంలోకి దిగారనేలా జరుగుతున్న దాడులు తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నాయి. షాద్‌నగర్‌లో సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కేపీ వాహనంపై దుండగులు దాడి చేసిన ఘటనపై రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నేతలు మండిపడ్డారు.బుధవారం రైతు కాలనీలో జర్నలిస్టు కేపీ ఇంటికి వెళ్లిన పిడబ్ల్యూజేఎఫ్ నేతలు రఘుపతి (వార్త), గణేష్ (సూర్య), సైదులు (నవతెలంగాణ) ఘటన స్థలాన్ని పరిశీలించారు.“ఈ దాడి కేవలం కారు మీదకాదు... స్వేచ్ఛా విలువల మీద దాడి. న్యాయం కోసం గొంతు పెంచే జర్నలిస్టులపై ఇలాంటి ఆకృత్యాలు పెరగడం పట్ల మేం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాం” అని వారు పేర్కొన్నారు.?? పోలీసుల నిర్లక్ష్యం? వెంటనే చర్యలు తీసుకోండి!ఈ దాడి ఘటనపై వెంటనే స్పందించి, నిందితులను అరెస్ట్ చేయాలని ఫెడరేషన్ నేతలు డిమాండ్ చేశారు. షాద్‌నగర్ సీఐ విజయ్ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడిన వారు, “మౌనంగా ఉంటే శాంతిని చించేసే దాడులు పెరుగుతాయి. కనీసం కరెక్ట్‌గాతైనా చర్య తీసుకోండి” అని చెప్పారు. స్పందించిన సీఐ, “తదుపరి విచారణ జరుగుతోంది, నిందితులపై చర్యలు తప్పవు” అని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.?? కలం మౌనమైతే... న్యాయం ఎక్కడ?“ఇది కేవలం ఒక వ్యక్తికి జరిగిన దాడి కాదు. ఇది మౌనంగా ఉంటే ఇంకెన్నో గొంతులను కొట్టేయడానికి ప్రయత్నం” అని టిడబ్ల్యూజేఎఫ్ నేతలు తీవ్రంగా విమర్శించారు. సంఘటనపై చర్చించి, యూనియన్ స్థాయిలో పూర్తి మద్దతుతో పోరాటం చేస్తామన్నారు. లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, నరేష్, రాకేష్, సాయినాథ్ రెడ్డి, బైరమోని మహేష్, బూర్గుల రమేష్, కృష్ణ, జగన్, భాస్కర్, రవి తేజ, నరేందర్ తదితరులు సంఘీభావం తెలిపారు.?? “దుండగుల చేతుల్లో భద్రతా వ్యవస్థ ఉందా?” %-% సీనియర్ నాయకుల ప్రశ పట్టణ సీనియర్ నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్తా, పటోళ్ల వెంకటేశ్వర రెడ్డి ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు.“మీడియా ప్రతినిధులపై ఇలాంటి దాడులు సభ్య సమాజానికి తలదించుకునే ఘటనలు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదు” అని వారు హెచ్చరించారు.

## ప్రజల ఆకాంక్షలకు నీరూరించిన సిద్ధార్థ రెడ్డి



రూ.1 లక్ష సొంత నిధులతో బోరు వేసి సేవాభావాన్ని చాటిన కాంగ్రెస్ సీనియర్ నేత నీటి కొరతతో అల్లాడిన కాలనీవాసులకు ఊరట కల్పించిన మానవతావాది కొత్తూరు, జూలై 17 (ప్రజా గొంతుక) పెంజర్ల గ్రామ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి ముందుకు వచ్చాడు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న కాలనీవాసుల విజ్ఞప్తికి స్పందించిన ఆయన, ఏ యవతగా ప్రభుత్వం వైపు చూస్తూ కూర్చోకుండా, తానే రూ.1 లక్ష తన సొంత నిధులతో బోరు వేయించడమే కాకుండా, నీటి సమస్యకు పరిష్కారం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల కష్టాలు నన్ను కదిలించాయి. నా వంతుగా చేయగలిగినంత సహాయం ఇస్తాను. అభివృద్ధి అనే పదం కేవలం నినాదంగా కాక, చర్యల రూపంలో నెరవేరాలి,” అని పేర్కొన్నారు.బోరు ద్వారా మంచి నీరు రావడంతో కాలనీవాసుల్లో ఆనందం వ్యక్తమైంది. “ఇంత వేగంగా స్పందించి మాకు నీటి సమస్య నుంచి విముక్తి కలిగించిన సిద్ధార్థ రెడ్డి సహాయం మరిచిపోలేం,” అంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలు కుటుంబాల ప్రజలు పాల్గొని ఆయనను పూలమాలలతో సత్కరించారు. గ్రామస్థుల అభిమానం చూస్తే, మామిడి సిద్ధార్థ రెడ్డి నిశ్శబ్దంగా చేసిన సేవలకు ఎంతగానో ప్రతిఫలం లభించినట్టు స్పష్టమవుతోంది.



## మహంతి రెడ్డి కి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి సుభాషిని దంపతుల కుమార్తె కర్నాటి మహంతి రెడ్డి హనుమకొండ సెయింట్ పీటర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు ఫార్మా డీ లో ఐదవ ర్యాంకులో ఉత్తీర్ణత సాధించి న సందర్భంగా పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసినారు మరియు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షులు భాషా రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూజ కృష్ణారెడ్డి వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు సేలం శ్రీనివాస రెడ్డి కర్నాటి సుధాకర్ రెడ్డి గుడేటి బాబు దేవరకొండ శీను గ్రామీణ వైద్యులు మేకల రమేష్ తదితర గ్రామం పెద్దలు పాల్గొన్నారు.

## టిజిఐఐసిచైర్మన్‌నిర్మల జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన




తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు...... రుద్రాక్షి నరసింహ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జులై:16 టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని టిజిఐఐసి ఆఫీసులో హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట అధ్యక్షుడు రుద్రాక్షీ నరసింహ,మరియు శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు తెలంగాణ యువజన సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి సిరిప్రగడ శ్రీనివాస్ శర్మ తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి లక్ష్మణ్ కుమార్ కలిసి పంచాంగ బహుకరణ చేసి శాలువాతో సన్మానించడం జరిగింది

## బి.పి మెర్సి ప్రెంచ్ ఎస్.ఎ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉద్యోగ పదవి విరమణ...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 16 ( ప్రజా గొంతుక): నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బి.పి. మెర్సి ప్రెంచ్ ఉద్యోగ పదవి విరమణలో మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 పూర్వ విద్యార్థులు పాల్గొని గతంలో ఇక్కడ పనిచేసి. మహబూబ్ నగర్ ఎనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉద్యోగ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా బి.పి మెర్సి ప్రెంచ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ పూర్వ విద్యార్థుల 1997-98 బ్యాచ్ విద్యార్థులు మేడం గారి సేవలను గుర్తుచేసుకుంటూ. విద్యార్థుల కొసం నిరంతరం కృషి చేసిన మేడంకు కృతజ్ఞతలు తెలుపుతూ తన యొక్క జీవితంలో ఆయురా రోగ్యాలను పొందాలని కోరుకుం టూ సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమాలలో పూర్వ విద్యార్థు లు బస్వరాజ్, ఉప్పరి తిమ్మప్ప, నరసింహయ్య శెట్టి, గట్టు రాయుడు లు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మర్రిగూడ,కస్తూరిబా విద్యాలయంలోమునుగోడుఎమ్మెల్యే కోమటిరెడ్డి

## రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు శంకుస్థాపన.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల కేంద్రంలో బుధవారం,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవి) మునుగోడు ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు.ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయడం, ప్రభుత్వ పాఠశాల విద్య పై ప్రజల్లో నమ్మకం కలిగేలా చేయడంలో భాగంగా కస్తూరిబా పాఠశాల లో 10 వ తరగతి లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విద్యార్థినులకు నగదు బహుమతి ని స్వయంగా అందించడానికి ఈ నెల 13 న కస్తూరిబా విద్యాలయానికి వెళ్లిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,దృష్టికి విద్యార్థినులు, సిబ్బంది తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను తీసుకొచ్చారు. విద్యార్థినుల సంఖ్య కు సరిపడా తరగతి గదులు, డార్మిటరీ గదులు, బాత్రూమ్స్ లేవని.. ఉన్న బాత్రూమ్స్ కూడా సరిగా లేవని రాజ్ గోపాల్ రెడ్డి కి విన్నవించారు.విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను తన కళ్లారా చూసిన రాజ్ గోపాల్ రెడ్డి వెంటనే తన వ్యక్తిగత ఇంజనీర్ కు ఫోన్ చేసి ప్రహరీ గోడ, అదనపు తరగతి గదుల నిర్మాణం, అదనపు బాత్రూమ్స్ నిర్మాణం చేపట్టేలా వెంటనే ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.అదేరోజు వ్యక్తిగత ఇంజనీరు కస్తూరిబా విద్యాలయానికి చేరుకుని విద్యార్థులకు కావలసిన తరగతి గదులు, బాత్రూమ్స్, ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్టిమేషన్స్ రెడీ చేసారు. విద్యార్థినులకు మాట ఇచ్చిన ప్రకారం రాజ్ గోపాల్ రెడ్డి తన సొంత నిధులతో కస్తూర్బా విద్యాలయానికి ప్రహరీ గోడ, 5 తరగతి గదులు, 20 బాత్రూమ్స్ ను నిర్మిస్తున్నారు.ఈరోజు ఈ అభివృద్ధి పనులను ప్రారంభించాలని స్థానిక మండల నాయకులకు ఆదేశించడంతో స్థానిక నాయకులు అందరూ కలిసి ప్రహరీ గోడ అదనపు తరగతి గదులు అదనపు బాత్రూంల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించారు. మాట ఇచ్చిన మూడు రోజుల్లోనే ఆ మాటను సాకారం చేస్తూ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి కస్తూర్బా విద్యాలయ విద్యార్థినులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ నాంపల్లి బ్లాక్ అద్యక్షులు రవీందర్రావు ,మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ ,అబ్బనగోని రాము, చిట్యాల యాదగిరిరెడ్డి, అయితగోని వెంకటయ్య ,చాపల రవి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు తక్షణమే

## షెడ్యూల్ 9 లో చేర్చాలి



బీసీ హక్కు సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...... ధనుంజయ నాయుడు డిమాండ్ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై :16 బీసీ హక్కు సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్ తెలంగాణ అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారుబుధవారం నాడు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరంలో అగ్రవర్ణాల పేదల కోసం అంటూ 103వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి పార్లమెంట్లో బిల్లు తెచ్చి రిజర్వేషన్ అమలు చేస్తున్న విధంగానే 2025లో కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు 50% విద్యా ఉద్యోగ చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా కమిషన్ ఏర్పాటు చేయాలని, బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద బీసీలకు దళితులకు పక్కా ఇళ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలని విద్యా హక్కు చట్టం ప్రకారం బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి తేవాలని కార్పొరేట్ పాఠశాల కళాశాల యూనివర్సిటీలలో వీరందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ఫీజులు చెల్లించే విధంగా ఈ పార్లమెంటు సమావేశాల్లోనే చట్ట సవరణ చేయాలని బీసీల ఆర్థిక అభివృద్ధికి చేతివృత్తుల వారికి చిన్న మధ్య తరహా పరిశ్రమ నెలకొల్పడానికి చిరు మధ్య తరహా వ్యాపారులకు ఐదు లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకు 50% సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని ఇందుకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వమే గ్యారెంటీగా ఉండాలని డిమాండ్ చేశారుధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చేగొండి మురళి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను అమరారపు పున్నయ్య తాళ్ల వెంకన్న,,పరికె భరత్ శీను, సత్యం, సూరయ్య నాగేశ్వరరావు , సాంబశివరావు,కృష్ణమూర్తి జయప్రతాప్ పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ

## ఆదేశాల మేరకు పని చేస్తాం..



మాజీ వైస్ ఎంపీపీ అంగడిపేట సుధాకర్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ 16 07 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తాం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుధాకర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరిట ప్రజలను మోసం చేసిందని ,రైతులకు రుణ మాఫీ చేయకుండా మోసం చేసిందన్నారు.ఇప్పుడు ప్రజా పాలనలో భాగంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసిందన్నారు. రైతులకు,రుణ మాఫీ ,రైతు భరోసా కూడా పూర్తి స్థాయిలో అమలు చేశాం కాబట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పని చేసి పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.



# కరుణించని వరుణుడు..

ఆందోళన చెందుతున్న రైతులు.. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 16 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా లో మే నెలలో ముందస్తు వర్షాలు కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ రైతులు భూమిని దుక్కి దున్ని సాగుకు సన్నద్ధం చేశారు. ఇందులో భాగంగా జూన్ నెలలో వేరుశనగ కంది, ఉల్లి, కొర్ర, సజ్జ, పత్తి, ఆముదాలు సాగు చేశారు సాగు చేసిన అనంతరం కొన్ని రోజులుగా చినుకు జాడ కనపడకపోవడంతో వేసిన పంటలు వాడి పోతుండడంతో రైతులు నష్టపోతున్నారు. ఎండలు కూడా పెరగడంతో మొలచిన మొలకలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒక ఎకరాకు 10 వేలు నుండి 20వేల రూపాయల వరకు ప్రస్తుతం పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు. ఇంకో పది రోజులు వర్షం రాకపోతే పంటలన్నీ ఎండిపోతాయని కావున వ్యవసాయ అధికారులు పొలాలను సందర్శించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు..

# సిపిఐజిల్లా మహాసభలకు

## ముస్తాబైన మధిర



సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు 19, 20 తేదీల్లో మధిర పట్టణం రెడ్డి గార్డెన్ లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఖమ్మం జిల్లా 23వ జిల్లా మహాసభలకు మధిర పట్టణం ముస్తాబైంది.పార్టీ జిల్లా మహాసభల్లో భాగంగా సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులు మధిర పరిధిలోని ఆత్కూరు రింగ్ సర్కిల్ ఏరియా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జెండాలు తోరణాలు ఫ్లెక్సీలతో నగరాన్ని ముస్తాబు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ జిల్లా మహాసభలకు సంబంధించి గత వారం రోజులుగా పార్టీ కార్యకర్తలతో కలిసి ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు.దేశ ప్రజల సామాజిక రాజకీయ,ఆర్థిక హక్కుల కోసం వందేళ్లుగా సుదీర్ఘమైన పోరాటాలను నడిపించిన సీపీఐ వందేళ్ళ స్ఫూర్తితో ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయడం కోసం పార్టీ శ్రేణులు సన్నద్ధమయ్యారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్లు మండల కార్యదర్శి యంగల ఆనందరావు జిల్లా నాయకులు ఎంఏ రహీం తలారి రమేష్ జల్లా బ్రహ్మం అన్నవరపు సత్యనారాయణ రంగు నాగకృష్ణ కొండూరి నాగేశ్వరరావు మల్లారం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మండల ధర్మరక్ష కమిటీ

## సభ్యుల ఆధ్వర్యములో సత్సంగం విజయవంతం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల చర్ల మండల ధర్మరక్ష కమిటీ సభ్యుల ఆధ్వర్యములో ప్రతి మంగళవారం చర్ల పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సత్సంగం మంగళవారం సిద్ధాంతి శ్రీనివాసరావు జానకి దంపతుల గృహమునందు జరిగినది.ఈ కార్యక్రమం నుంచి జరిగిన తర్వాత వికాస తరంగిణి కమిటీ వారు అందజేసిన భగవద్గీత పుస్తకాలను చర్ల మండల ధర్మ రక్షకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి కమిటీ వారికీచర్లమండల ధర్మ రక్షకమిటీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీ రామ నామాన్ని పలుకుతు భజన చేశారు.

# కోరుట్ల పురపాల సంఘం

## ఆధ్వర్యంలో నమస్తే డే




ఒక మార్పు అభివృద్ధికి మలుపు మున్సిపల్ కమిషనర్ రవీందర్ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్) , కోరుట్ల ఈరోజు కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున నమస్తే డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు మరియు వేస్ట్ పిక్చర్ కి ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈ కేవైసీ చేయించారని,అలాగే పారిశుద్ధ కార్మికులకు పి.పి.ఈ వ్యక్తిగత రక్షణ పరికరాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ కూడా వీటి గురించి అవగాహన కల్పించి వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ గారి చేతుల మీదుగా అందజేశారు.దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ వారి విధులు నిర్వహిస్తున్నప్పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని తెలపడం జరిగింది మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ మరియు వేస్ట్ పిక్చర్ ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని దానివల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటివి లాభాలు పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ , మరియు సానిటరీ జవాన్లు, పారిశుద్ధ కార్మికులు మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 17 జులై 2025

# మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి...

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి**

**మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ లాభసాటి పామాయిల్ పంట సాగు దిశగా రైతుల దృష్టి సారించాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**






మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క), ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి.దివ్య, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ రాజ్ ఠాకూర్ లతో కలిసి పెద్దపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,, ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని అన్నారు. రాష్ట్రంలో మహిళలు భద్రాచలం, యాదాద్రి, వేములవాడ ఎక్కడికైనా ఉచితంగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయల మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 670 కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందిస్తామని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు. గతంలో అందించిన మంచి కార్యక్రమాలను రెట్టింపు సహాయం ప్రస్తుతం అందిస్తున్నామని అన్నారు. పామాయిల్ పంట పెద్దపెల్లి జిల్లాలో విస్తారంగా పండించాలని, ఎకరానికి నాలుగు సంవత్సరాలలో 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో ఆదాయం లభిస్తుందని, పామాయిల్ పంటకు మార్కెట్ సమస్య, కోతుల బెడద, కార్మికుల సమస్య ఉండదని అన్నారు. 25 వేల వరకు పామాయిల్ పంటకు ధర లభించేలా కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లిలో తిరుమాలయ కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తుందని అన్నారు. రాబోయే నెల రోజులలో సిద్దిపేటలో పెద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు. మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడం తో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. మంథని కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో మహిళా సంఘాల ద్వారా మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళల ద్వారా రైతులు పండించిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేశామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు పెద్దపల్లి పట్టణంలో వీ - హబ్ మంజూరు చేశామని, మరో నెల రోజుల్లో దీనిని ప్రారంభిస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వంతో విధానపరమైన చర్చలు జరిపి గోదావరి, కృష్ణ నది జలాల్లో మన హక్కులు కాపాడేందుకు, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,, అందుకున్న విజయం అందరికి పంచుద్దామనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాల దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్ల అధికంగా రుణాలు తీసుకున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలకు కమిషన్ కింద లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలు వరకు వచ్చిందని అన్నారు. 67 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఐక్యంగా ఉండాలని అన్నారు.మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కూడా నేడు 4 మహిళ సభ్యులకు కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు. దసరా, దీపావళి పండుగకు ప్రభుత్వం ఉచితంగా చీరల పంపిణీ కోసం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలని, 10 మందికి ఉపాధి కల్పించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్ప నూనెతో లడ్డు తయారు చేసి పంపిణీ చేస్తే ప్రధాన మంత్రి సైతం మనకి బాత్ లో పొగిడారని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలు డ్రోన్ వ్యాపారం కూడా చేస్తున్నారని, మహిళలు వివిధ రకాలైన వ్యాపారాలు చేసేందుకు ముందుకు రావాలని ధైర్యంగా ఉండాలని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,,జిల్లాలో 16 వేల 800 స్వశక్తి మహిళా సంఘాలకు 15 కోట్ల 74 లక్షల రూపాయలు వడ్డీ సబ్సిడీ కింద ఇప్పటి వరకు విడుదల చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 67 మంది సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 87 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని అన్నారు.ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని, ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందని అన్నారు, ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దే బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో 2189 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళల ద్వారా నడుస్తున్న 3150 వ్యాపార యూనిట్ల విస్తరణకు సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు 9 అద్దె బస్సులు పెట్టామని అన్నారు. మంథని, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో పీఎం కుసుమ్ పథకం కింద 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా పెద్దపల్లి పట్టణంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే 15 రోజులలో వీ హబ్ క్రింద ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,, వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టిందని, మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు. 32 మంది సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 41 లక్షల 69 వేల 873 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం మహిళ సంఘాలకు నాణ్యమైన చీరలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 4521 మహిళా సంఘాలకు 4 కోట్ల 94 లక్షల రూపాయల వడ్డి లేని రుణాల క్రింద పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు మహిళా సంఘాలతో బ్యాంకు లింకేజీ కింద 56 కోట్ల 50 లక్షల రూపాయలు, 514 మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 11 కోట్ల 75 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి ఎలిగేడు, జూలపల్లి, ఓదెల , సుల్తానాబాద్ మండల సమాఖ్యల ద్వారా ఆర్టీసీ సంస్థకు ఏర్పాటు చేసిన అద్దె బస్సుల మొదటి నెల ఆదాయం 3 లక్షల 47 వేల 340 రూపాయలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ , మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళలే నేరుగా నేడు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేస్తూ 10 మందికి ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పి.వేణు, జే. అరుణ శ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జెడ్పీ సిఈఓ నరేందర్, డిఆర్డిఓ ఎం. కాళిందిని, డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో దుర్గాబాయి దేశ్ముఖ్ రేనోవా క్యాన్సర్ హాస్పిటల్ లోచికిత్స పొందుతున్న

-గట్టు మండలం చాగదోన గ్రామానికి చెందిన ఎం.డి.చాంద్ భాషను పరమర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 16 (ప్రజా గొంతుక): అదేవిధంగా గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రహీమత్ భాషను పరమార్శించి వారి ఆరోగ్య పరిస్థితులను డాక్టర్ ఆజాద్ చంద్రశేఖర్ గారితో మాట్లాడి వారు కోరుకునే విధంగా మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కోరన మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్ గారు సీనియర్ నాయకులు అంగడి బస్వరాజ్ గారు ప్రీతం నాథ్ విజయ్ కుమార్ కాజా మైన్ భాషలు ఉన్నరు.



## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపనచేసినఏఎంసీ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కృషితో మంజూరు అయినా ఇందిరమ్మ ఇళ్లుకు వెంకటాపురం గ్రామ%శీ% లో పలు ఇందిరమ్మ ఇళ్ళకు శంకుస్థాపన చేసిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి వెన్నపూస కృష్ణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి కర్నాటి సుధాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆత్మకమిటి డైరెక్టర్ లు కంచర్ల వెంకట నరసయ్య షేక్ ఇస్మాయిల్ మండల హౌసింగ్ ఏ ఈ గోపి ఆ గ్రామా పంచాయితీల కార్యదర్శులు మండల పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ శీలం వెంకటరామిరెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాషా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ఎర్రుపాలెం సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు గ్రామల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి మేరీ చెన్నయ్య దోమండల నాగేశ్వరావు మండల నాయకులు నంద్రు జనార్దన్ రావు కర్నాటి సుధాకర్ రెడ్డి మేకల రమేష్ బాలరాజు వరుణ్ తిరుమల రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఉత్పత్తుల మేళా




ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైజింగ్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ సూచనలతో బుధవారం రోజున కోరుట్ల మునిసిపాలిటీలోనీ స్వశక్తి మహిళా భవన్ లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా నిర్వహించారు ఇందులో మెప్మా ఆర్పీలు మరియు మహిళా సంఘల సభ్యులు తయారు చేసినటువంటి తినుబండారాలు మరియు ఇతర పదార్థాలను స్టాల్స్ లా ఏర్పాటుచేసి విక్రయిస్తున్నారు. మరియు పలువార్డులలో తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త  మరియు ప్లాస్టిక్ నిషేధం గురించి మహిళా సంఘాల సభ్యులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్, మెప్మా టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్ , సి.ఓ.లు సంధ్య, గంగరాణి మెప్మా సిబ్బంది, మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు...




# ఓదెలలో బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం  ఓదెల,కాల్వ శ్రీరాంపూర్ చివరి ఆయకట్టు వరకు రైతులకు కాళేశ్వరం కన్నెపల్లి పంప్ హౌస్ స్టార్ట్ చేసి వెంటనే నీటిని విడుదల చేయాలి అని నేటి మంత్రుల పర్యటన అడ్డుకుంటామని పిలిపునిచ్చిన నేపథ్యంలో బుధవారం ఉదయం అక్రమ అరెస్ట్ చేసి పొత్కపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. రైతులకు నీరు అందించని చేతగాని ప్రభుత్వం,అక్రమ అరెస్టుల తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. వెంటనే నీటిని విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి,యువత మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రెడ్డి శ్రీనివాస్ గౌడ్,పోత్కపల్లి మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి,నాయకులు చర్లపల్లి సురేష్ గౌడ్,కనికిరెడ్డి సతీష్,ఐరెడ్డి కిషన్ రెడ్డి,మద్దెల శ్రీనివాస్, గడ్డం అజయ్, బినవేని పరుశురాం,శనవేన మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రామాజీపేటలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపత్రాల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్   రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో బుధవారం ఎంపీడీఓ చిరంజీవి  ఇందిరమ్మ ఇళ్ల  కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంజూరైన ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ  మహేష్, మాజీ ఎంపీటీసీ బెజ్జంకి మోహన్ పిఎసిఎస్    వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి,బొలిశెట్టి నారాయణ,సూర విజయ్  లబ్ధిదారులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలలో విద్య తోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్   జడ్.పి.హెచ్.ఎస్ రామాజీపేట్ పాఠశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుతారని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, రమేష్, విజయ్, కుమార్, కిరణ్, యశోద, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి అటెండర్ శేఖర్ స్కావెంజర్ నర్సు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



స్కాలర్షిప్లు రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు  ఫీజులతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి  చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజుల ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ విద్యారంగంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్ లతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలని, చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు.. బుధవారం రోజున చౌటుప్పల్ పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో స్వాగతం సభలు నిర్వహించి, కళాశాల కమిటీ వేయడం జరిగింది, అనంతరం విద్యార్థులతోటి సమస్యలు తెలుసుకుంటూ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కారానికై విద్యా రంగంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ,తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్లో ఉన్న 8150  కోట్ల పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్  పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు, అదేవిధంగా చౌటుప్పల్లో ప్రభుత్వం కళాశాల ఎన్నికల హామీగానే మిగిలిపోయిందని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ప్రవేట్ వైపు చూస్తున్నారని, చదువుకు దూరమైతున్నారని హైదరాబాద్ అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోతే స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్,మండల ఉపాధ్యక్షులు వరుణ్,,మండల కమిటీ సభ్యులు కిషోర్,సృజన,నూతన కళాశాల కమిటీ అధ్యక్షులుగా కార్యదర్శులుగా మాధురి,సృజన,శ్రీవాణి,కృష్ణ నూతన బాయ్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పవన్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చండూరు మండల కేంద్రంలో కోమటిరెడ్డి సంకీర్తన రెడ్డి జన్మదిన వేడుకలు.




(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి తనయుడు సుశి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలపర్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్తన రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం మరియు చండూరు టౌన్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ సమక్షంలో కేక్ కట్ చేసి బాణ సంచాలు పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, గంటసత్యం, దోటి వెంకన్న, కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేష్ ,రామ్మూర్తి ,జనార్ధన్ ,ధర్మేందర్ ,కృష్ణారెడ్డి ,వేణు, మంజు ,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న జ్యోతి బీమ్ భారత్



మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ మీటింగ్  ఆషాడ మాసం సందర్భంగా.. మైంది ప్రోగ్రాం లో పాల్గొన్న.. మహిళ నాయకులు ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)  రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పార్టీ కార్యాలయం వద్ద రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భారతి ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ మరియు మైంది ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ... వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలు కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు మహిళా విభాగ కమిటీలు పార్టీ యొక్క నియమాలు చర్చించడం జరిగింది అలాగే ఆషాడం గోరింటాకు సెలబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది గత 18 నెలల నుండి చేస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలను.. ప్రజల వద్దకు చేర్చాలని సమత ప్రకాష్ తెలియజేశారు.. ముఖ్యంగా.. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకి ఉచితంగా ఆర్టీసీ బస్సు. పేదోడి సొంతింటి కల నిజం చేయడం ఇందిరాజమ్మ రాజ్యంలో.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ని మరియు 500 రూపాయలకే గ్యాస్ అందజేయడం  అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంతోమందికి ప్రభుత్వ ఉద్యోగాలు అందజేయడం  ముఖ్యంగా పేదోడికి సన్న బియ్యం దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలోనే ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ జిల్లా చైర్మన్ అనిత రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి లక్ష్మమ్మ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కమలమ్మ బ్లాక్ అధ్యక్షరాలు పద్మారెడ్డి జనరల్ సెక్రటరీ సుగుణ రెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ అమృత నాయుడు జల్పల్లి మున్సిపల్ ప్రెసిడెంట్ నజీమ్ సుల్తాన్ కందుకూర్ మండల్ ప్రెసిడెంట్ కవిత మీర్పేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ పద్మశ్రీ భారతమ్మ ప్రభావతి సరూర్నగర్ ప్రెసిడెంట్ అరుణ మహిళలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



# గుండె సమస్యతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం.

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సామల్ల లక్ష్మీనారాయణ గుండె సమస్యతో బాధపడుతూ పేదరికంతో ఆసుపత్రి ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ సేవా సమితి సభ్యులు  చలించిమానవతా దృక్పథంతో స్పందించి, లక్ష్మీనారాయణ, భార్య  భాగ్యలక్ష్మి కుటుంబానికి రూ. 10,000/వి  ఆర్థిక సహాయాన్ని ఈరోజు అందించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారూ. ఈ కార్యక్రమంలో ఏలేటి జలంధర్ రెడ్డి, అంతడుపుల లక్ష్మణ్, మోత్కూరి హరీష్ గౌడ్, దగడు వేణు, బోడుగం శ్రీనివాస్, గుండా మధు, అనుపురం శ్రీవర్ధన్ గౌడ్, పుల్లూరి రాజుగౌడ్, గోపిడి రాజు,బొడ్డం మహేందర్ కాంగ్రెస్ యూత్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 17 జులై 2025

# పార్కు స్థలాల రక్షణకు బీజేపీ రిలే నిరాహార దీక్ష

కబ్జాదారులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్–బీఆర్ఎస్ శ్రీరాములు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్కుల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నందున,వాటిని పరిరక్షించాలన్న డిమాండ్‌తో బీజేపీ నేతలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి,రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష ప్రారంభమైంది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అందెల శ్రీరాములు,మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు.పార్కు స్థలాలను మాయంచేస్తూ కాంగ్రెస్,బీఆర్ఎస్ నేతలు చేతులు కలిపారని ఆరోపించారు.వందల గజాల భూములు కబ్జాలో పడిపోయిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని విమర్శించారు.కబ్జాదారులపై చర్యలు తీసుకుని భూములు తిరిగి కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోకపోతే ఉద్యమాన్ని ముమ్మరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాపయ్య గౌడ్,కొలన్ శంకర్ రెడ్డి,మిద్దె సుదర్శన్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,తర్రే మల్లేష్ యాదవ్,చెరుకుపల్లి వెంకట్ రెడ్డి,నడి కుడ యాదగిరి,ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి,తోట శ్రీధర్ రెడ్డి,దడిగ శంకర్,నిమ్మల సునీత,శ్రీకాంత్ గౌడ్,గడ్డం లక్ష్మారెడ్డి,ఏనుగు రామిరెడ్డి,పేతుల పుల్లారెడ్డి,నవారు శ్రీనివాస్ రెడ్డి,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రేసు నరసింహారెడ్డి,పాలు బాయ్ లక్ష్మణ్,నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, సైదులు,రాంబాబు గౌడ్,లాలా సందీప్,రవి గౌడ్,కుంటి భాస్కర్,మంత్రి మహేష్,సాయి సంతోష్,కొండల్ యాదవ్ తదితర బీజేపీ, బీజేవైఎం నేతలు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబ భద్రత.

ఆకన్పల్లిలో ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించాలి రెహమాన్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఆకన్ పల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దుబ్బచర్ల శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్.బి.ఐ ఏజీఎం రెహమాన్ హాజరై,ప్రజలకు వివిధ ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కలిగించారు.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ( పి.ఎం.ఎస్.బి.వై) ద్వారా రూ.20 చెల్లించి ప్రమాదవశాత్తు మరణమైతే రూ.2 లక్షల బీమా లభిస్తుందని, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన (పి.ఎం.జె.జె.బి.వై) ద్వారా రూ.436 చెల్లించి సహజ మరణానికి రూ.2 లక్షల బీమా ప్రయోజనం లభిస్తుందని తెలిపారు.అదేవిధంగా పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్,అటల్ పెన్షన్ యోజనల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.ఒకసారి బీమా చేసిన తరువాత ప్రతి సంవత్సరం ఖాతాలో సమర్పణ డబ్బులు ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు.బ్యాంకు ఖాతాలు లేని వారు వెంటనే ఖాతాలు తెరచుకొని బీమా చేయించుకోవాలని హితవు పలికారు.అనుమానాస్పద ఫోన్ కాల్స్, ఓటిపి అడిగే వ్యక్తులను నమ్మరాదని,బ్యాంకు మేనేజర్లు ఎప్పుడూ వ్యక్తిగత సమాచారం ఫోన్‌లో అడగరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎల్.డి.ఎం సుశీల్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్ ఎం రామారావు,మేనేజర్ సురేష్,ఫీల్డ్ ఆఫీసర్ దశరథ్ నాయక్,సీసీ రాజబాబు,వివో–ఏ సునీత,వివో అధ్యక్షురాలు బి. బాలమణి, వీఐడీఎస్–ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు మరియు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# భవాని నగర్ త్వరలో మంచి రోజులు రాబోతున్నాయి.. నెమలి అనిల్ కుమార్



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి 16 జులై 20 25 మల్లాపూర్ డివిజన్ లోని భవాని నగర్ కాలనీలో ఇటీవలే నిర్వహించిన "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా వెలువడిన సమస్యల్లో ప్రధానంగా ఉన్న బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో సుమారు 73 లక్షలు మంజూరు అయినట్టు రెండు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వ నాయకులు అధికారుల సమక్షంలో 10-08-2023 రోజున శిలాఫలకం కూడా ఏర్పాటు చేసి బాక్స్ డ్రైన్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించినప్పటి నుండి ఒక్క రూపాయి నిమిత్తం పని కూడా జరగలేదు అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ గారు %జుజు% గారికి వివరించారు,ఈ సందర్భంగా లిఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అతిత్వరలో పనులను ప్రారంభించి బాక్స్ డ్రైన్ సమస్యని పరిష్కరించాలని కోరుతూ %జుజు% శ్రీ నాగేందర్ గారికి వినతి పత్రాన్ని అందచేశారు,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాంద్ర శ్రీకాంత్ రెడ్డి గారు,సంయుక్త కార్యదర్శి %ఎ%.శ్రీనివాస్ గారు గారు ,భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి గారు,మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్కు గారు,శ్రవణ్ గౌడ్ గారు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చెయ్యాలి

మద్దూరు మండలం:ప్రజా గొంతుక ప్రతినిది: (ఏలూరు,బాలకృష్ణ) జులై:16:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, నరసాయ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా ప్రజా పరిషత్ సీఈవో శ్రీ రమేష్ ముఖ్య నిర్వాహన అధికారి ఆకస్మికంగా సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేద కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను వేగవంతంగా మొదలుపెట్టి పూర్తి చెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, భాస్కర్ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మరియు లబ్ధిదారులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# వరదనీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 16 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎన్ క్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ 1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా నిర్మాణం చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పనులను చేపడుతున్నామని తెలిపారు. వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎండి.ఇబ్రహీం, మహ్మద్ కాజా మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీపీ




ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూలై 16 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఫైండ్ల రాజయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మరియు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి రాజయ్య అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మారేపల్లి మోహన్, దైనంపెల్లి కరణ్ బాబు, సవాసి రమేష్, భానుచందర్, అమ్మ అశోక్, కోగిల తిరుపతి, కోగిల రవి కిరణ్, కోగిల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13 లోపు వికలాంగుల పెంచిన పెన్షన్ ఇవ్వకుంటే ఉద్యమిస్తాం.. మందకృష్ణ మాదిగ



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 16. జూన్ 2025 ఆగష్ 13న జరగబోయే వికలాంగుల మహాగర్జన కార్యక్రమానికి సంబంధించి ఈరోజు మేడ్చల్ జిల్లాలో ఏర్పాటు చేసిన వికలాంగుల చేయూత సన్నాహ సభ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవ్వడం జరిగింది .ఈ కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర సీనియర్ నాయకులు బోడుప్పల్ నుండి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి సన్నాహ సభకు హాజరై హాజరు కావడం జరిగింది...మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న పింఛన్లు పెంచక పోవడం సిగ్గుచేటు అని అన్నారు, ఆగస్టు 13వ తారీకు లోపు పింఛన్లు పెంచక పోతే రేవంత్ రెడ్డి సీఎంపదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమానికి %ఎన్నూూ% జిల్లా అధ్యక్షులు వినయ్ గారు ,రాష్ట్ర నాయకులు చిప్పల శ్రీధర్,తుక్కోజి అమరేందర్ ఆవుల పాండు యాదవ్,మూగ రమేష్, అన్న మహేష్, బాలు,హనుమంత్, తమన్, కృష్ణ, సుధాకర్,కిషోర్, నాగేష్ యాదవ్, బోడుప్పల్ నగర పాలక సంస్థ %వీఌూ% అధ్యక్షులు మైసగాల్ల శివ,%% రాజు,%ణ% సురేష్,%+% రాజు,ప్రవీణ్ తదితరులు పాల్గొనారు...

# మహిళలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా:మహిళా సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తెలిపారు. బుధవారం లేఖల సమావేశంలో తెలియజేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని,మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం,500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇల్లు,పెట్రోల్ పంపుల కేటాయింపుతో పాటు మహిళా సంఘాల బలోపేతానికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు.మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించేందుకు ప్రభుత్వం రూ.344 కోట్లు సెర్ప్‌కి విడుదల చేసిన విషయాన్ని పేర్కొన్నారు.ఇందులో గ్రామీణ సంఘాలకు రూ.300 కోట్లు,పట్టణ సంఘాలకు రూ.44 కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.శనివారం వరకు చెక్కుల పంపిణీ కొనసాగుతుందని చెప్పారు.అదే విధంగా ప్రమాద బీమా,రుణ బీమా చెక్కులు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు.ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 385 మంది మహిళా సంఘాల సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా,2,502 కుటుంబాలకు రుణ బీమా పరిహారం అందించారని పేర్కొన్నారు.

# ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 16 (ప్రజాగొంతుక) : కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 20 మంది లబ్ధిదారులకు 20,02,320/- ఇరవై లక్షల రెండు వేల మూడు వందల ఇరవై రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కులను బుధవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని , సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్దన్న లాగా నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, అక్బర్ ఖాన్, %వీణ% ఇబ్రహిం, మల్లేష్ గుప్తా, రాజు నాయక్, నరేందర్ బల్లా, యూసఫ్, కాజా, సందీప్ రెడ్డి, మల్లేష్, గోపాల్ రావు, శివ, నరేష్, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బోనాల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 15 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. బోనాల సందర్భంగా తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ని 92 దేవాలయాలకు మంజూరైన రూ.30,61,000/ ముప్పై లక్షల అరవై ఒక వెయ్యి రూపాయలు మంజూరైన నిధులను చెక్కులను దేవాలయాల కమిటీ ప్రతినిధులకు బుధవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకోవాలని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, %ఌూజ% చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని, బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల ప్రజలు వైభవంగ పండుగలు జరుపుకునేల కృషి చేస్తున్నారు అని, ఎమ్మెల్యే తెలిపారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసి కన్నుల పండుగ వాతావరణం లో బోనాలు జరిగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేవాలయాల కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## రోడ్ విస్తరణ బాధితులకు న్యాయం జరగాలి: కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ లో.. సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన 100 అడుగుల రోడ్ విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులను సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి స్వయంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ:-బాధితులకు తగిన న్యాయం జరగాలని, టి డి ఆర్ (ట్రాన్స్‌ఫరల్ డెవలప్మెంట్ రైట్స్) కు బదులుగా ప్రభుత్వం నిర్ణయించిన విలువకు మూడు రెట్లు నగదు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అలాగే,పూర్తిగా స్థలం కోల్పోయిన వారికి వేరే ప్రాంతంలో స్థలం కేటాయించాలనే డిమాండ్‌ను ప్రభుత్వానికి సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని,న్యాయం జరిగే వరకు బాధితుల వెంబడి నిలుస్తానని ఆకుల శ్రీవాణి ధైర్యం చెప్పారు.




## సీజనల్ వ్యాధులు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

మద్దూరు మండలం:ప్రజాగొంతుక ప్రతినిధి:(ఏలూరి, బాలకృష్ణ) జులై: 16:సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల పరిధిలో గల కేజీబీ హాస్టల్, మరియు మోడల్ స్కూల్ హాస్టల్, మరియు ఎస్సీ హాస్టల్లను, సందర్శించి దోమల నివారణకు ఆ హాస్టల్ల చుట్టు ప్రక్కల బాహ్య ప్రదేశాలలో మరియు లోపల స్ప్రే చేయించి వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి వ్యక్తిగత శుభ్రత భాగంగా చేతి శుభ్రత పద్ధతులు డెమోస్ట్రేషన్ చేస్తూ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి శ్రీమతి రజిత మాట్లాడుతూ పరిసరాల ప్రాముఖ్యతపై మరియు నీటి నిల్వలు ఉన్నచోట దోమల నివారణకై డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా, వ్యాధుల నివారణకై దోమల యొక్క లార్వాను నిర్మూలించుటకు థియోపాస్ మందు స్ప్రే చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబానిట్ ఆఫీసర్ సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్ రఘు, హుస్నాబాద్ హెల్త్ అసిస్టెంట్లై జే.కొమురయ్య, ఏఎన్ఎం హాస్టల్ వార్డెన్, ఎం.డి, ఫరీద్ ఖాన్ ఫీల్డ్ వర్కర్ ఆశలు స్ప్రే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం మండల బిజెపి సన్నాహక సమావేశం:

గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించిన అందెల శ్రీరాములు

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ బిజెపి అధ్యక్షుడు యదీష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా నూతనంగా ఎన్నికైనటువంటి రంగారెడ్డి రూరల్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల మాజీ ప్రజా ప్రతినిధులకు,మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు మాధవచారి,మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్,మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## మళ్లీ సారే కావాలంటున్నారు.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల మరియు మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-మళ్లీ తెలంగాణలో కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సమర్థంగా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. త్వరలోనే ప్రతి మండలంలో పార్టీ కార్యాలయాలు ప్రారంభించాలని,ప్రతిపక్షంలో ఉండగలిగితేనే నిజమైన నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని వ్యాఖ్యానించారు. గతంలో వైఎస్సార్ హయాంలో,కేసీఆర్ పదేళ్ల పాలనలో వర్షాలు సమృద్ధిగా కురవగా,నేడు ప్రకృతి సహకరించడం లేదని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రేణులను మోసం చేస్తోందని విమర్శించారు. రైతు భరోసా పథకం కేవలం ఎన్నికల ముందు ఒకసారి ఇచ్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరమని,కేసీఆర్ హయాంలో 11 సార్లు ఇచ్చినప్పుడు ఎన్ని సార్లు సంబరాలు చేసుకున్నామో అడిగారు. రైతు మరణాలపై గతంలో ఇచ్చే రూ.5 లక్షల బీమాను నేడు నిలిపివేయడాన్ని తప్పుపట్టారు. మహిళలకు ఎన్నికల ముందు హామీగా ఇచ్చిన తులం బంగారం,విద్యార్థినీలకు స్కూటీలు ఇప్పటికీ నెరవేరలేదని విమర్శించారు. ఎన్నికల దృష్ట్యా ప్రస్తుతం రేషన్ కార్డుల పంపిణీని పెద్ద ఎత్తున ప్రచారం చేయడంహాస్యాస్పదమన్నారు. గతంలో మిషన్ భగీరథ ద్వారా పరిష్కరించిన నీటి సమస్యలు మళ్లీపునరావృతమవుతున్నాయని, మహిళలు ఖాళీ బిందెలతో తిరుగుతున్న దృశ్యాలు తాము మళ్లీ చూస్తున్నామని విచారం వ్యక్తం చేశారు. అధికారులు ప్రజల పక్షంగా పనిచేయాలని, అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా నిజాయితీగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని,మండల సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరి వీరభద్రంకు నివాళి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ప్రమాదవశాత్తు మరణించిన దుమ్ముగూడెం మండల సిపిఎం పార్టీ నాయకులు కల్లూరి వీరభద్రం కు ఆ పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. బుధవారం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.. కల్లూరి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కల్లూరి కుటుంబ సభ్యులను పరామర్శించి, కల్లూరి అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కల్లూరి వీరభద్రం మృతి చెందడం చాలా బాధాకరమని, ఆయన మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ వీరభద్రం కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. కల్లూరు వీరభద్రం సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యుడుగా, చిన్ననాలబెల్లి పంచాయతీలో వార్డు మెంబరుగా ఎంతో చురుకుగా పనిచేశాడని, నిరంతరం ప్రజలలో ఉండేవాడని అన్నారు. అనంతరం నిర్వహించిన కల్లూరి వీరభద్రం అంత్యక్రియలో పాల్గొని కల్లూరి వీరభద్రం పార్థివ దేహాన్ని మోశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య, సరియం కోటేశ్వరావు యలమంచి వంశీకృష్ణ, కొరసా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, కొడాలి లోకేష్ బాబు, యాస శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమ నేత తీన్మార్ మల్లన్న పై దాడిచర్యలను బీసీ బిడ్డగా ఖండిస్తున్న.సల్ల నరసింహ



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడిపల్లిమండలం ,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ చెందిన దేవేందర్ నగర్ ఫేస్ 2కాలనీ అధ్యక్షులు సల్ల నరసింహ యాదవ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడులు తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా చల్ల నరసింహ తీన్మార్ మల్లన్న కలిసి ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగినది. అనంతరం నరసింహ మాట్లాడుతూ ఒక బీసీ ఉద్యమనేత పై ఈ విధమైన చర్యలు ఈ విధమైన దాడులు చేయడం అనేది కరెక్ట్ కాదు ఏదైనా ఉంటే సామరస్యంగా కూర్చొని మాట్లాడుకోవాలి. అంతే తప్ప ఒక వ్యక్తిపై దాడి చేయడం అనేది మన తెలంగాణ సంస్కృతి కాదు అని అన్నారు. ఈ విధమైన దాడులు జరిగితే బీసీలు అంతఒకటై కచ్చితంగా సంఘటితమై ఎదుర్కొనే రోజులు త్వరలోనే రాబోతున్నాయని అన్నారు.

## 19వ, 17వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం




ప్రజా గొంతుక న్యూస్ , జూలై 16/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలకు సంయుక్తంగా 19వ, 17వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం నేడు కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ. ఏ క్లబ్‌లో ఘనంగా జరిగింది. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ %�డ% ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. గని ప్రమాదాల్లో మరణించిన వారికి మౌనం పాటించడంతో ప్రారంభమైన ఈ సమావేశంలో రక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర రావు గత 18వ రక్షణ సమావేశ మినిట్స్‌పై, ఏరియాలో రక్షణకు తీసుకుంటున్న చర్యలు, ప్రమాదాల నియంత్రణకు చేపడుతున్న పనులు, 12వ నేషనల్ సేఫ్టీ కాన్ఫరెన్స్ మినిట్స్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, సురక్షితమైన ఉత్పత్తిని సాధించాలని, "జీరో హాం" (ప్రమాద రహిత) లక్ష్యంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇల్లందు ఏరియా సేఫ్టీ అధికారి ఎం.డి జాకీర్ హుస్సేన్ గత 16వ రక్షణ సమావేశ మినిట్స్‌పై, ఏరియాలో రక్షణకు తీసుకుంటున్న చర్యలు, ప్రమాదాల నియంత్రణకు చేపడుతున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, అన్ని గనుల మేనేజర్‌లు, రక్షణ అధికారులు రక్షణపై చర్చించారు. (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ) అధికారులు మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, ప్రమాదాల నియంత్రణకు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసినందుకు కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా రక్షణను మరింత మెరుగుపరచుకొని సురక్షితమైన ఉత్పత్తిని సాధించాలని సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %�డ% ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లుతో పాటు డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఉమేష్ మధుకర్ రావు సవార్కర్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) ఎస్. ఆనంద్ వెల్, జిఎం (సేఫ్టీ) చింతల శ్రీనివాస్, %ణణమీ% అధికారులు, కొత్తగూడెం, ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్‌లు, సేఫ్టీ అధికారులు, అన్ని యూనియన్ ప్రతినిధులు, ఏజెంట్‌లు, ప్రాజెక్ట్ ఆఫీసర్‌లు, శాఖాధిపతులు, మేనేజర్‌లు, ఇంజనీర్‌లు, రక్షణ అధికారులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. గనుల పనితీరు, రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తల గురించి వివరంగా చర్చించారు. ఈ సమావేశం సింగరేణిలో సురక్షితమైన పని వాతావరణం పట్ల నిబద్ధతను పునరుద్ఘాటించింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఆరోగ్య మిత్రలకు తక్షణమే వేతనాలు చెల్లించాలి

నాలుగు నెలలుగా ఆరోగ్య మిత్రలకు వేతనాలు అందక అవస్థలు ఆరోగ్య మిత్ర శ్రీరంగం రమేష్ ప్రజా గొంతుక న్యూస్, (జులై 16)సూర్యాపేట: నాలుగు నెలలుగా ఆరోగ్య మిత్రలకు వేతనాలు అందక అవస్థలు పడుతున్నారని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి వేతనాలు అందేలా చూడాలని ఆరోగ్య మిత్ర శ్రీరంగం రమేష్ బుధవారం ఒక ప్రకటనలో జిల్లాలో 23 మంది ఆరోగ్య ఆరోగ్యశ్రీలో ఆరోగ్య మిత్రలుగా పనిచేస్తున్నామని గత నాలుగు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో మా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ



కాలపరిమితి ఒక సంవత్సరం పూర్తయినదని మళ్లీ ఏజెన్సీ రెన్యువల్ కాకపోడంతో వేతనాలు రావడం లేదని మా కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ మినహాయించి 13600 వస్తున్నాయని తక్కువ వేతనాలతో అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని వాపోయారు. కుటుంబ పోషణ లేక పస్తులు ఉండే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వేతనాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఎన్నో ఏండ్లుగా నిరుపేదలు ఎదురుచూస్తు, వారి సొంత ఇంటికలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చబోతుందని గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం గోపాల్ నగర్, గ్రామాలలో నిరుపేద లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక ప్రభుత్వమని అన్నారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేకపోయిందని, నేడు చెప్పిన విధంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డులు, ఉచిత బస్సు, ఆరోగ్య భీమా, 500 రూపాయలకు సబ్సిడీ సిలిండర్ గ్యాస్, నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం ఇలా అనేక పథకాలను పేదల సంక్షేమం కోసం అందిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఎద్దు నాగయ్య,పస్తం పోశయ్య,వద్ది ఎల్లయ్య, సిరిపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత పొందవచ్చు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ధ్యానం చేయడం వల్ల మానసిక ఒత్తిడిని దూరం చేసి మానసిక ప్రశాంతతను పొందవచ్చుని, ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఒక గంట ధ్యానం చేయవలెనని హార్ట్ఫుల్నెస్ సంస్థ నోడల్ అధికారి ఎ. సీతామహాలక్ష్మి అన్నారు. బుధవారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో




ఎన్ఎస్ఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హార్ట్ఫుల్నెస్ సంస్థ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. కృష్ణవేణి అధ్యక్షతన కళాశాల విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హార్ట్ఫుల్నెస్ నోడల్ కోఆర్డినేటర్ ఎ. సీతామాలక్ష్మి మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల మానసిక, ఒత్తిడిని అలజడిని దూరం చేయవచ్చును. మానసిక వైఖరిలో దీర్ఘకాలిక మార్పు వస్తుందని ప్రతి విద్యార్థి ప్రతి రోజు ఒక గంట ధ్యానం చేయవలెనని తెలిపారు. ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చు. ధ్యానపక్రియ హృదయానికి కేంద్రంగా చేసుకొని చేసే జ్ఞాన ప్రక్రియ ఎప్పుడైతే మనం హృదయానికి కనెక్ట్ అవ్వగలుగుతమో తాము అప్పుడు ఇన్స్పైర్ మనకు కలుగుతుంది. అలాగే హృదయం పైన ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, ఆరోగ్యం కుదుటపడుతుంది మరియు మెమొరీ పెరుగుతుంది, పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించవచ్చు అని తెలిపారు. ఎ . మోహన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా, మన నడవడికలోనూ, ఆలోచనలోనూ, మార్పులు రావడం ద్వారా జీవితాన్ని ఆనందంగా సంతోషంగా ప్రశాంతతో జీవించగలుగుతామని తెలిపినారు, మనం ధ్యానం చేయడం, నిత్య నూతనంగా చైతన్యాంగా ఉంటూ మనం చేసే పనుల్లో మరింత నాణ్యత ను పెంచుకోగలుగుతాం అని తెలిపారు , ఈ కార్యక్రమం గురించి ప్రిన్సిపాల్ మేడం శ్రీమతి సి హెచ్.కృష్ణవేణి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచిది అని విద్యార్థులు , అధ్యాపకులు రోజు ధ్యానం చేయడం వలన మానసిక ఆరోగ్యం మరియు మనస్సు ప్రశాంతంగా ఉంటుంది అని తెలిపారు, ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం , అద్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్ రావు, హార్ట్ఫుల్నెస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఖబడ్దార్ జగదీష్ రెడ్డి

పోంగులేటి శ్రీనివాసరెడ్డి గారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు..నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి సైదులు.. ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం పదవి లో ఉన్నప్పుడు చేపట్టిన సంస్కరణలు, నిర్ణయాలతో పది మందికి మేలు జరగాలని కోరుకునే వ్యక్తి పోంగులేటి శ్రీనివాసరెడ్డి గారు అని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి సైదులు అన్నారు.. అలాంటి వ్యక్తి వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు.. మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఎదుగుదల చూసి ఓర్వలేక చేస్తున్న జగదీశ్ రెడ్డి ఖబడ్దార్..పోంగులేటి చరిష్మా ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, నిత్యం ప్రజలతో మమేకమయ్యే మంత్రి పై నిందలు వేస్తారా, పోంగులేటి శ్రీనన్న పై మరోసారి ఎలాంటి వ్యాఖ్యలు చేసిన ఊరుకునేది లేదని యడవల్లి సైదులు హెచ్చరించారు.




# ఉచిత దంత వైద్య పరీక్షలు

గొల్లపెల్లి జులై 16 ప్రజా గొంతుక (గాజుల ప్రభాకర్) శీను నాయక్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ రాజు ఆధ్వర్యంలో,జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ,పిల్లలందరూ దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. రోజుకు రెండు సార్లు బ్రష్ చేసుకోవాలని అలాగే అతిచల్లటి పదార్థాలను, అతివేడి పదార్థాలను అసలే తీసుకోరాదని సూచించారు, విద్యార్థులందరికీ దంతాల సంరక్షణ పట్ల సంపూర్ణమైన అవగాహన కల్పించారు.వైద్య పరీక్షల అనంతరం విద్యార్థులందరికీ అవసరమైన మందులను,బ్రష్ పేస్టు లను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు కర్ణాకర్, రాజేశం,హరికృష్ణ,సత్య, రవీందర్,బాలచంద్రుడు, చంద్రశేఖర్,శరత్ చందర్, విజయ,ప్రకాష్,స్రవంతి, నందయ్య,రాజనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థికి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ 16 07 2025 బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి హనుమాద్రి చంద్రవర్ధన్ గౌడ్ ఎంపికైనట్లు వెల్లడించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బుధవారం నాడు విడుదల చేసిన రెండవ జాబితా లో బాసర ట్రిబుల్ ఐటీ కి హనుమాద్రి చంద్రవర్ధన్ గౌడ్ ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థి కి ఆయన పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం సన్మానించడం జరిగిందని . ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి అరికెల యాదగిరి వారిని ప్రత్యేకంగా ఆహ్వానించామని తెలియజేశారుమండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క జీవితంలో




ప్రత్యేకమైన మంచి స్థానం కి ఎదగాలని తల్లిదండ్రుల కుమంచి విలువ లుకాకుండా మన వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అలా పేరు తీసుకువస్తే మన పాఠశాల పేరు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని ఎక్కడో చదువుకుంటున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు కూడా మన పాఠశాలకు వచ్చి విద్య బోధన చేసుకోవాలని వారికి ఆశలు కలుగుతాయని అలాంటి మంచి పేరు ప్రతిష్టలు పాఠశాలలను బట్టి ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పినటువంటి విద్యను సరియైన సమయాలలో క్రమశిక్షణతో చదువుకుంటూ అందరి హృదయాలను గెలుచుకునే విధంగా ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన వాకిటి అనంతరెడ్డి

భువనగిరి జులై 16 ప్రజా గొంతుక ప్రతినిధి భువనగిరి బైపాస్ లో బుధవారం రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన సందర్భంగా



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మంత్రి వెంకటరెడ్డిని కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర నరసింహ సుక్క ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

# బొడ్డు బాబురావుకు హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ తేజావత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

సకల కళల పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో కళాకారుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నాడు నేలకొండపల్లిలోని శ్రీ పుట్టపర్తి సాయిబాబా మందిరంలో జరిగింది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి



చెందిన విద్యా సేవా మరియు ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డుల గ్రహీత బొడ్డు బాబురావు ని హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ తేజావత్ రా%శీ%దాస్ నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. బొడ్డు బాబురావు ఇప్పటికి 52 సార్లు రక్తదానం చేయటమే కాక నవోదయ, సైనిక్ స్కూల్, ఎస్సీ, ఎస్టి, బీసీ గురుకులాల్లో, మైనార్టీ వెల్ఫేర్ తదితర విద్యాలయాల్లో విద్యార్థులను చేర్పించినందుకుగాను సమాజంలో అనేక అవగాహన కార్యక్రమాలలో తన వంతు పాత్ర పోషించినందుకు కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరుకులు, ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పాలు పంపిణీ చేసినందుకు గాను ఈ సన్మానం చేస్తున్నట్లు తేజావత్ రాందాస్ నాయక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మేరె నాగేశ్వరరావు, మహేశ్వర నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, తెల్లగొర్ల లింగస్వామి, కట్టెకోల చిన్ని కృష్ణయ్య, తేజావత్ భిక్షం నాయక్, కళాకారిణి కొమ్ము రమ, టి. తార తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి మండలం లో వర్షాలు కురవాలని రోకలి కి కప్పను కట్టి ఊరేగింపు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నాంపల్లి మండల కేంద్రంలోని పెద్దాపురం గ్రామంలో వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు



రోకలిబండకు కొత్త గుడ్డల్లో ఒక కప్పును కట్టి పసుపు, కుంకుమలతో అలంకరించి పెద్దాపురం గ్రామంలోడప్పు చెప్పులతో కప్పనుఊరేగించారు. ప్రతి ఇంటి నుంచి బిందెలలో నీళ్లు తీసుకువచ్చి ఆలయాల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం :జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 16 (ప్రజాగొంతుక) : హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ థీమ్ పార్కును డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, స్థానిక నాయకులతో కలసి పార్క్ అభివృద్ధి పనులను గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్



కమిటీ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని, అధికారుల సమన్వయంతో, పార్కులు,రోడ్లు, డ్రైనేజీలు,నీటి సరఫరా వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ కర్తవ్యమని, ప్రతి ఒక్క పౌరుడు మెరుగైన జీవన ప్రమాణాలను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు మిరియాల రాఘవరావు, కట్ల శేఖర్ రెడ్డీ, మిరియాల ప్రీతం, శ్రీనివాస్, రాజేశ్వర గౌడ్, ప్రభాకర్, శంకర్, కిషోర్, మోసిన్, రవి, ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ రవి, కిరణ్, శ్రీనువాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## రసాయనంబాస్వరంఎరువులువాడకాన్ని తగ్గించాలి



మాసాయిపేట మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ 16 07 2025 మెదక్ జిల్లా మా సాయి పేట మండల కేంద్రంలో బుధవారం నాడు మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ గౌడ్ వరి నాట్లు వేసే పోలాలను సందర్శించడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన భాస్వరం ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి నేల సారాన్ని మెరుగుపరచడానికి వరి సాగులో ఫాస్ఫేట్ కరిగే బ్యాక్టీరియా పి ఎస్ బి ఉపయోగించబడుతుందని. బయోఫెర్టిలైజర్గా పి ఎస్ బి ని విత్తన శుద్ధి, నేలలో వేయడం లేదా ఎఫ్వైఎం వంటి సేంద్రియ పదార్థాలతో కలపడం వంటి వివిధ పద్ధతుల ద్వారా ఉపయోగించవచ్చు. ఇది నేల లో గడ్డ కట్టి ఉన్న భాస్వరాన్ని కరిగించి మొక్కకు ఉపయోగపడేలా సహాయపడుతుంది, పంట దిగుబడిని పెంచుతుంది.భాస్వరాన్ని కరిగించడం ద్వారా, పి ఎస్ బి వరి ఇతర పంటలకు నేల సారాన్ని పోషక లభ్యతను పెంచుతుంది. భాస్వరం మొక్క శోషణను మెరుగుపరచడం, వేర్ల అభివృద్ధిని ప్రేరేపించడం జరుగుతుందని వ్యాధులు కరువులకు నిరోధకతను పెంచడం ద్వారా పి ఎస్ బి మొక్కల పెరుగుదలను ప్రోత్సహించగలదు. వరిలో బాటలు తీయడంవల్ల ప్రయోజనాలు:వరి చేనులో కాలి బాటలు తీయడం వల్ల ఎక్కువ గాలి వరి పైరులోకి ప్రవేశించి దుబ్బులకు అధిక ఆక్సిజన్ను అందిస్తుంది. దీనివల్ల మొక్కలలో కిరానా జన్య సంయోగ క్రియ బాగా జరిగి మొక్కలు పచ్చధనంతో నిండి అధిక దిగుబడులిచ్చే అవకాశాలున్నాయి. వరి ఎక్కువ దుబ్బు కట్టడానికి అవకాశముంది. బాటలు తీసి బాటలో నడుస్తూ ఎరువులు చల్లటం వల్ల చేనులో అన్ని దుబ్బులకు సమానంగా పడతామేగాక ఎరువు ఆదా అవుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారిని రజిత, ఏటీఎం కిరణ్ ,రైతులు రామకృష్ణ ,జనార్దన్ రెడ్డి , పరశురాం రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ అధికారులతో కలిసి మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన రాష్ట్ర జిల్లా కోఆర్డినేటర్స్.



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర వ్యవసాయ మార్కెట్ కార్యాలయములో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావుతో కలిసి సంబంధిత అధికారులు రాష్ట్ర జిల్లా పరిశీలకులు ధాన్యం కొనుగోళ్ళ సమయంలో జరుగుతున్న ఇబ్బందుల విషయమై చర్చించినారుఖరీఫ్ రబీ సీజన్లలో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాటుచేసిన కేంద్రాల్లో కావాల్సిన యంత్ర పరికరాలు సకాలంలో అందుతున్నాయా లేదా అన్న అంశంపై రాష్ట్ర కోఆర్డినేటర్ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.సి.మల్లయ్య,జిల్లా కోఆర్డినేటర్ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ బీ.ఎన్.రావు మరియు జిల్లా కోఆర్డినేటర్ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.గణేష్ మధిర వ్యవసాయ మార్కెట్ లో ఉన్న ప్యాడీ క్లీనర్లు వినోఇంగ్ ఫ్యాన్స్,తేమ శాతం నిర్ధారణ యంత్రాలతో పాటు ఎలక్ట్రానిక్ కాంటాలను పరిశీలించానారు. ఆ తర్వాత మార్కెట్ కార్యాలయంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బండారు నరసింహారావు అధ్యక్షతన సొసైటీల సీఈఓలు ఐకేపీ మార్కెట్ ఉద్యోగులతో పాటు రైతులతో సమావేశమై కొనుగోళ్ల కేంద్రాలలో కల్పించిన సౌకర్యాలు అందిన పరికరాలపై ఆరా తీయడంతో పాటు ఇంకా ఏమైనా సౌకర్యాలు అవసరమా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం యస్.ఎం.ఏ ఏం.రామకృష్ణ మధిర మార్కెట్ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ కార్యదర్శి కే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు




## వినోద్ రాథోడ్ ఆధ్వర్యంలోవైద్య శిబిరం

పడమటి తండా గ్రామపంచాయతీ లో ఉచిత వైద్య శిబిరం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామంలో జూలై 17 నా ఆర్కన్ హాస్పిటల్ వినోద్ రాథోడ్ ఆధ్వర్యంలో పడమటి తండా మరియు ఎన్టీఆర్ తండా గ్రామ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు మరియు "ఫుల్ బాడీ చెకప్" నిర్వహిస్తున్నారు కావున గ్రామ ప్రజలు అందరు హాజరు కావాలని, సంబందించిన ఏర్పాట్లకు సహకరించాలని కోరుకుంటున్నాను.తేదీ 17-07-2025(గురువారం నందు)సమయం : ఉదయం 9.30 నుండిమధ్యానం 2.30 గంటల వరకుపడమటి తండా, గ్రామ పంచాయతీఆఫీసు నందు.వినోద్ రాథోడ్



## ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో పత్తి పంట పరిశీలించడం జరిగింది. సిరిపురం గ్రామంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను నానో యూరియా వాడటం వలన పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని నానో యూరియాను ఎంపిక చేసిన కలుపు మందులలో కలిపి పిచికారి చేయవచ్చునని రైతులకు వివరించడం జరిగింది. అలాగే మధిర రైతు వేదికలో ఏఈఓ ఏ ఓ లకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత్ వ్యవసాయ విస్తరణ అధికారులు వేణు గురుమూర్తి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## మెదక్ జిల్లా ఇంచార్జ్ కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి రాక.

అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు హాజరై విజయవంతం చేయాలి.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు.పులిమామిడి నవీన్ గుప్తా

ప్రజా గొంతుక//నర్సాపూర్ మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపల్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి చెక్కులు, మరియు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి రానున్నట్లు పులిమామిడి నవీన్ గుప్తా .ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పులిమామిడి నవీన్ గుప్తా, మాట్లాడుతూ, నియోజవర్గంలోని ఎన్ ఎస్ యు ఐ నాయకులు. పార్టీ అభిమానులు. పార్టీ ముఖ్య నాయకులు యువజన సంఘం నాయకులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లువర్తింప చేయాలి



మేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న మేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు ఖమ్మంపాడు గ్రామంలో ఇంకా పూరిగుడిసె లో ఉన్న ప్రతి పేదవాడికి అర్హులుగా గుర్తించి ఇందిరమ్మ ఇల్లు వర్తింప చేయాలనీ డిమాండ్ చేశారు

## అంతర్రాష్ట్ర డిక్కీ దొంగల ముఠా అరెస్ట్.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జులై: 16




రాత్రి,పగలు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్...తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 13 నేరాలను చేసిన ముఠా...12 లక్షల విలువ గల బంగారు ఆభరణాలు (11.50 గ్రాములు)...300 గ్రాముల వెండి ఆభరణాలు...25 వేల రూపాయల నగదు ఒక సెల్ ఫోన్,బైక్ స్వాధీనం...తాళం వేసి ఉన్న ఇల్లే వీరి టార్గెట్...డీఎస్పీ శివరాంరెడ్డి ఆదేశాలతో నల్లగొండ వన్ టౌన్ పోలీసులు, చందంపేట మరియు పెద్దవూరలలో విస్తృత వాహన తనిఖీలు.. అనుమానస్పదంగా తచ్చాడుతున్న ఇద్దరు జైలు జీవితం గడిపిన దోస్తులు...నిందితులను అదుపులో తీసుకుని విచారించగా ఇరువురు బైక్ డిక్కీ దొంగతనాలకు పాల్పడుతున్నట్టు విచారణలో నిజాలు కక్కిన దొంగలు...పాప్లాన్ డివైస్ (వేలిముద్ర తనిఖీ పరికరం) ద్వారా చెక్ చేయగా పాత నేరస్తులు అని నిర్ధారణ...ఒక వ్యక్తి అనుమానస్పదంగా నల్లగొండ వన్ టౌన్ ఏరియాలో దొంగలిచ్చిన బంగారాన్ని విక్రయం కొరకు బంగారు షాప్ కి వచ్చినట్టు సమాచారం అందుకున్న వన్టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి...వెంటనే పట్టుబడి చేసి విచారించగా వన్ టౌన్ టూ టౌన్ పిఎస్ పరిధిలో మూడు దొంగతనాలు పాల్పడినట్టు నిర్ధారణ...వీరంతా తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 28 కేసులలో పాత నేరస్తులే...ఎట్టకేలకు జిల్లా ప్రజలను నిద్రాహారాలు లేకుండా దొంగతనాలకు పాల్పడుతూ భయాందోళన కలిగించిన నిందితులను కటకటాల పాలు చేశారు నల్లగొండ జిల్లా పోలీసులు..నల్గొండ డిఎస్పి కే శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఇట్టి కేసును చాకచక్యంగా వ్యవహరించిన నల్గొండ సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎం జితేందర్ రెడ్డి, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ బీసన్న, సిసిఎస్ ఎస్ఐ శివకుమార్, విజయ్ కుమార్ వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, పుష్పగిరి,నాగరాజు, వహీద్ పాషా, సిసిఎస్ కానిస్టేబుల్స్ గులాం దస్తగిరి, గణేష్ లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులను ప్రకటించారు...

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 17 జులై 2025

# జగన్ అన్న ఆశీస్సులతో పోటీ చేస్తా...

## తెలంగాణలో వైఎస్ఆర్ సిపి ని బలోపేతం చేస్తాం



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. 2009 సెప్టెంబర్ 2 వైయస్సార్ లేడు అనే వార్త ప్రతి వైయస్సార్ అభిమానులకు జీర్ణించుకోలేని పరిస్థితి అప్పటినుంచి నేను బొడ్డు ప్రవీణ్, జగనన్నకు ఒక సైనికుడిగా ఒక అభిమానిగా నా ప్రయాణం 2010 ప్రతాప్ రెడ్డి రాష్ట్ర యువజన నాయకుడు ఉమ్మడి తెలంగాణ ఆంధ్ర యువజన నాయకుడి సమక్షంలో 200 బైకు ర్యాలీ సుమారు 30 కిలోమీటర్లు బైకు రాలితో వెళ్లి వైఎస్ఆర్సిపిలో చేరాను అని అప్పటినుంచి వైయస్సార్ అంటే భక్తి జగనన్న అంటే వీరాభిమానం అప్పటి నుంచి ఎన్నో ఇబ్బందులు పోలీస్ కేసులు అవమానాలు భరిస్తూ ఏ రోజైనా జగనన్న నన్ను గుర్తిస్తాడని అనేక సేవా కార్యక్రమాలు, వైయస్సార్ వర్ధంతి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగిందని జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా జగనన్న పెళ్లిరోజు సందర్భంగా ఎంతోమందికి అన్నదాన కార్యక్రమం, వృద్ధులకు అనాధలకు పండ్లు ఇతర సామాగ్రి పంపిణీ చేయడం, ఇలాంటి కార్యక్రమాలు వారి యొక్క కుటుంబం పై ఉన్న అభిమానంతో నిర్వహించామని, జనగామ నుండి వైయస్సార్ ఘాట్ వరకు సైకిల్ యాత్ర పాదయాత్ర నిర్వహించామని, తెలంగాణలో పార్టీ లేదని కొంతమంది ఎగతాళి చేసినసేవాకార్యక్రమాలునిర్వహిస్తున్నామని, జగన్ అన్న ఆశీస్సులతో జనగాం నియోజవర్గం లలోని జడ్పిటిసి ఎస్సీ రిజర్వేషన్ ఎక్కడ వచ్చిన పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని,వైయస్సార్ కుటుంబ సభ్యుల అభిమానులు అందరి సపోర్టుతో జడ్పిటిసి ఎన్నికల్లో గెలిచి వైయస్సార్ కుఅంకితం చేస్తామని ప్రజల ఆశీస్సులు దేవిని ఆశీస్సులు వైఎస్ఆర్ ఆశీస్సులు ఉండాలని జనగాం జిల్లా ప్రజలుతనకు మద్దతు ఇవ్వాలని కోరారు..

# ఇందిరమ్మ రాజ్యంలో సొంత

# ఇంటి కల నెరవేరుతున్న వేళ..





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుతుందని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో లబ్ధిదారులైన ఆరే లక్ష్మి, పోచంపల్లి రేఖ ,కామీడీ చంద్రకళ, గంధ మల్ల ఎల్లమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల మేలుకోరే ప్రజా ప్రభుత్వమని అన్నారు. పది సంవత్సరాలు తెలంగాణలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేకపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు ,రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం ,గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంట్ బిల్లు ,సన్న బియ్యం ఈ పథకాలు ఏ ఒక్కరికైనా వచ్చాయని నిరూపిస్తే రాబోయే ఎన్నికల్లో ఏ ఒక్కరిని ఓటు కూడా అడగమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని పథకాలు ఇస్తుంటే టిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ఎన్నో అబద్ధపు ప్రజల ప్రచారాలు చేస్తున్నారని వారి మాటలు ప్రజలు నమ్మే రోజులు లేవని అన్నారు. రానున్న ఎన్నికలలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పందిపెల్లి నర్సిరెడ్డి, కిష్టయ్య , సూత్రపు రామకృష్ణ, రమేష్ , అవధూత శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి




ప్రజా గొంతుక//హత్నూర //హత్నూర మండలం నాగుల్ దేవులపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ నయీం తన ఫామ్ హౌస్ లో ఒంటరిగా నివాసం ఉంటూ అప్పుడప్పుడు హైదరాబాద్ వెళ్లివస్తూ ఉంటాడు ఈ నెల 10వ తేదీన ఫామ్ హౌస్ లోని తన గెస్ట్ హౌస్ లో ఏకాంతంగా ఉన్నప్పుడు అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నయీం పై దాడి చేశారని వారి కుటుంబీకులు తెలిపారు. బుధ వారం నాడు వారి కుటింబుకులు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన అర్ధ రాత్రి సుమారు 11 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు వచ్చి తన మామ నయీం పై విచక్షణా రహితంగా రాళ్ళతో దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న కొందరు వెంటనే హైదరాబాద్ ఆసుపత్రికి తరలించి నట్లు పేర్కొన్నారు.దీంతో పోలీసులకు పిర్యాదు చేశామన్నారు.నయీం పై దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుని కుటింబికులు కోరారు.

# 20 లీటర్ల గుడుంబా పట్టివేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూలై 16 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఎస్సై పరమేశ్వర్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ప్రగతి సింగారం గ్రామానికి చేరుకోగా పోలీసులు రావడాన్ని గమనించిన గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన అజ్మీర రామ్ సింగ్ అనే వ్యక్తి యూరియా బస్తాతో పారిపోతుండగా ఎస్సై తన సిబ్బందితో అతన్ని పట్టుకోగా యూరియా సంచిలో దాదాపు 20 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా అతని పట్టుకుని పంచనామా నిర్వహించి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు మండలంలో అన్ని గ్రామాలలో గుడుంబా ఎవరైనా అమ్మిన సరఫరా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




# అడవి జీవాలకు రక్షణ ఎవరు...?

## అనే వార్తకు స్పందించిన ఫారెస్ట్ అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావురాత్రి వేళల్లో వేటాడే కేటుగాళ్లు విద్యుత్ ను ఉపయోగించి మూగ జీవాల ప్రాణాలు హరిస్తున్నారు. అనేవార్తకు మధిర ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (సీఐ )శ్రీనివాస్ రెడ్డి మరియు ఎస్ఐ వెంకట లక్ష్మి స్పందించి వేటాడే ప్రదేశాన్ని సందర్శించి మూగజీవాల ప్రాణానికి ఎవరు హాని తలపెట్టిన లేదా వేటాడిన వైల్డ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని నాన్ బియిలబుల్ కేసులు పెట్టటం జరుగుతుంది అని ప్రకృతిని మనమే కాపాడు కోవాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్ ఐ వెంకటలక్ష్మి సిబ్బందికి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా నూతనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టన

ప్రజా గొంతుక/మల్యాల జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో బుధవారం నూతనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతి ప్రతిష్టింప చేశారు. ఈ సందర్భంగా రెండు రెండు రోజుల నుండి వివిధ పూజ కార్యక్రమాలు, చండీ హెూమాలు , నవగ్రహ పూజలు,కల్న పూజ, కుంకుమ పూజా కార్యక్రమాలు, అమ్మవారి మూలవిరాట్ విగ్రహానికి అభిషేకలు, ప్రత్యేక పూజలు అర్చకులు అర్చకులు సంతోష్,ఉమామహేశ్వర్, ప్రణీత్ శర్మ, వేద మంత్రచారణలతో, మేళ తాళాలతో, ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట జరిపారు. విగ్రహ దాత శేఖర్ లావణ్య , కుటుంబ సభ్యులు, ముదిరాజ్ సంఘ సభ్యులు కీసర గణేష్, నీలం రవి, స్వామి, గడుగు రవి, కోయిల మల్లేశం,గడుగు రఘు, దేవయ్య స్వామి, రాజు, మహిళా లు, తదితరులు పాల్గొన్నారు.






## రైలు నుండి జారిపడ్డ వ్యక్తిని హాస్పటల్ తరలించిన...

# ఎస్ఐ దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ నుండి పడి యువకుడికి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలించిన పోలీసులు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని పోత్కపల్లి రైల్వే స్టేషన్ లో బుధవారం రాత్రి సికింద్రాబాద్ నుండి సిర్పూర్ కాగజ్నగర్ కు వెళ్తున్న భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ లో నుండి పోత్కపల్లి రైల్వే స్టేషన్ లో మంచిర్యాల్ జిల్లా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన మాదాస్ తరుణ్ (23) ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు స్థానికులు వెంటనే గమనించి 100 కి డయల్ చేయగా పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని 108 అంబులెన్స్ లో కరీంనగర్ హాస్పిటల్ కి తరలించారు.

# కాంగ్రెస్‌లో చేరిన... బిజెపి నాయకులు



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు మాజీ ఉప సర్పంచ్ నులుగొండ సురేష్ బాబు తన అనుచరులతో కలిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరడం శుభపరిణామన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి-శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి,మ్యాక లక్ష్మణ్,మిట్టీ శ్రీను,బివి రమణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో భాజపా గెలుపే

# లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి.

ప్రజా గొంతుక/మల్యాల బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మల్యాల లో స్థానిక సంస్థల కార్యశాల ఏర్పాటు చేయడం జరిగింది.ఎన్నికలలో అధిక మొత్తంలో ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకుని మండల ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని మరియు మల్యాల జెడ్పిటిసిని బిజెపి కైవసం చేసుకోవాలని ఈ కార్యక్రమం ముఖ్య అతిథి జిల్లా సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు నివ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో విఫలం పైన కాంగ్రెస్ పార్టీ 420 హామీల పైన ఇంటింటికి ప్రచారం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. 11 సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ గారు గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సౌకర్యాల కోసం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం నిధులు మరియు అభివృద్ధి కార్యక్రమాల పైన ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్ .రాచర్ల రమేష్. కొడుదల రాజయ్య. కిల్లేటి రమేష్. ముదిగంటి రాజు. బొట్ల ప్రసాద్. లక్ష్మారెడ్డి. కోను లక్ష్మణ్. కొండబత్తిని గంగాధర్. పిల్లి రాజశేఖర్. మల్లేశం యాదవ్. పొనగంటి గౌతమ్. కర్బుజా చక్రం గౌడ్.బాలే గంగ స్వామి. పొన్నం సాయి కుమార్. జనగం రాములు. కటకం లత. అవుదుర్తి రమ. కట్ట జ్యోతి. హర్షవర్ధన్, నక్క ఆనందం. బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.